




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 296 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 1 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 296 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 1 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఒక్కరి దానం.. వేలమందికి నీడనిచ్చే మహావృక్షం

- విశాఖ జిల్లాలో నారా లోకేశ్ పర్యటన
- హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆలయాన్ని సందర్శించిన మంత్రి
- హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ
- ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనం ప్రారంభం
- జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌కు ప్రారంభోత్సవం



పెన్ పవర్ డెస్క్:"ఒక వ్యక్తి చేసిన దానం.. నేడు వేల మందికి నీడనిచ్చే మహావృక్షంగా మారింది. సివిల్ సొసైటీ, ప్రభుత్వం, అధికారులు కలిసి పనిచేస్తే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ఈ ప్రాంగణమే ఒక చక్కటి ఉదాహరణ" అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇవాళ విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం గంభీరంలో ఆయన పలు సేవా, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనాన్ని, ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సంస్థకు సహకరిస్తున్న ముఖ్య దాతలతో బోర్డ్‌రూమ్ సమావేశంలో పాల్గొన్నారు.

- మిగతా 2లో



## పౌరసేవల్లో డేటా అనలటిక్స్.. పాలనలో కొత్త శకానికి చంద్రబాబు శ్రీకారం

- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రజల అభిప్రాయాలు, డేటా ఆధారంగా పౌరసేవలు మెరుగుపరచాలని సీఎం ఆదేశం
- పారిశుధ్యంపై రాజీ లేదని, సంక్షేమ హాస్టళ్లలో నెలకోసారి పేరెంట్స్ మీటింగ్ పెట్టాలని సూచన
- ప్రభుత్వ శాఖల సేవలు, ధ్రువపత్రాల జారీ మొత్తం ఆన్‌లైన్‌లోనే జరగాలని నిర్దేశం
- వెలిగొండ తరహాలో ప్రతి కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం పెంచాలని పిలుపు
- నిరుపయోగంగా ఉన్న 5.70 లక్షల ఎకరాల భూమిని సద్వినియోగం చేసుకోవాలని ఆదేశాలు

పెన్ పవర్ డెస్క్:ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు, డేటా అనలటిక్స్‌ను విశ్లేషించడం ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌరసేవలను మరింత మెరుగుపరచాలని, అవసరమైన మార్పులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం అమరావతిలోని

- మిగతా 2లో



## కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర

- వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి కృష్ణా జలాలను విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- పంచెకట్టులో కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు, హారతి.. సాష్టాంగ నమస్కారం
- రాబోయే తరాల కోసం పనిచేస్తా, ఓట్ల కోసం కాదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- ఇక మార్కాపురం టైం మొదలైందని, ఈ ప్రాంతం అన్‌స్టాపబుల్ అని వ్యాఖ్య
- ఉద్యమకారుడు పూలసుబ్బయ్య కుటుంబ సభ్యులను సత్కరించిన చంద్రబాబు

వెలిగొండ బంగారు కొండ అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను జాతికి అంకితం చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు."మాట ఇచ్చాను.. నిలబెట్టుకున్నాను. పునాది వేశాను.. ప్రాజెక్టును పూర్తి చేశానని సగర్వంగా చెబుతున్నాను. ఇది నా అదృష్టం. 30 ఏళ్ల క్రితం 1996లో ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశాను. 30 ఏళ్ల తర్వాత మొదటి దశ ప్రారంభించి జాతికి అంకితం చేశాను.

- మిగతా 2లో








## పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

పెన్ పవర్ డెస్క్: రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణశాఖల మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక

- మిగతా 2లో

## రెండ్రోజుల పాటు పులివెందులలో జగన్ పర్యటన

- సెప్టెంబర్ 1, 2 తేదీల్లో వైఎస్ జగన్ పులివెందుల పర్యటన
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్థంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్
- ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తండ్రికి నివాళులు
- పర్యటనలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండనున్న మాజీ సీఎం

- మిగతా 2లో





## సింధు జలాలపై తీర్పు.. కోర్టుకు ఆ పరిధిలేదన్న భారత్

- సింధు జలాల ఒప్పందంపై హేగ్ కోర్టు తీర్పును తిరస్కరించిన భారత్
- ఆ కోర్టుకు తమపై ఎలాంటి అధికారం లేదని స్పష్టం
- కోర్టు ఏర్పాటు చట్టవిరుద్ధమని పేర్కొన్న విదేశాంగ శాఖ
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- తీర్పుతో తమ ప్రాజెక్టులపై ప్రభావం ఉండదని వెల్లడి

పెన్ పవర్ డెస్క్: సింధు జలాల ఒప్పందంపై ప్రపంచబ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టు ఇచ్చిన తీర్పును భారత్ తోసిపుచ్చింది. ఈ న్యాయస్థానం చట్టవిరుద్ధంగా ఏర్పాటైనదిగా పేర్కొంది. సింధు జలాల ఒప్పందం తాత్కాలిక నిలుపుదల కొనసాగుతుందని స్పష్టంచేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం సింధు జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రపంచ

- మిగతా 2లో

## యూపీలో విషాదం.. బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుళ్లు, 11 మంది మృతి

- యూపీలోని కౌశాంబిలో బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం
- 11 మంది మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు
- శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం NDRF, SDRF బృందాల సహాయక చర్యలు
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్‌గ్రేషియా
- ఘటనపై సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి, బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం



పెన్ పవర్ డెస్క్:ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో సోమవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ బాణాసంచా ఫ్యాక్టరీలో

- మిగతా 2లో



## రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?

### కూనంనేని సంచలన వ్యాఖ్యలు

- మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలన్న కూనంనేని
- స్వేచ్ఛ లేకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరిక
- సీఎంపై వ్యక్తిగత విమర్శలు సరికాదని కొండా సుస్మితకు సూచన
- రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు ఉండాలన్న కూనంనేని
- కోటి ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని వెల్లడి

- మిగతా 2లో



## విజయ్ ప్రధాని అభ్యర్థిత్వం రగడ.. కాంగ్రెస్, డీఎంకే నేతల ఫైర్

- 2029లో విజయ్ ప్రధాని అభ్యర్థి అంటూ టీవీకే ప్రచారం
- దీనిపై డీఎంకేతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం
- మా పీఎం అభ్యర్థి రాహుల్ గాంధీనేనని స్పష్టం చేసిన కాంగ్రెస్

- మిగతా 2లో



## ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ..

### యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి చర్చలు

- ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో మోదీ భేటీ
- యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి సమావేశం
- హర్మూజ్ జలసంధిపై చర్చ జరిగి ఉండొచ్చని అంచనా
- ఇరాన్ యుద్ధం కోరుకోవడం లేదన్న పెజెష్కియాన్
- అర్మేనియా ప్రధాని పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ

- మిగతా 2లో

కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

## ఎడిటర్ వ్యూ

# ఒక్కరి దానం.. వేలమందికి నీడనిచ్చే మహావృక్షం

**సేవే పరమావధిగా సాగిన జీవితం**

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. దివంగత 'పద్మశ్రీ' డాక్టర్ ఎస్.వి. ఆదినారాయణరావు గారు, వారి కుటుంబం సమాజ సేవ కోసం ఆరు ఎకరాల భూమిని కేటాయించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆ భూమిలో నేడు కాలేజీ, హరేకృష్ణ మిషన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం, వృద్ధుల సంరక్షణ కేంద్రం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కొనియాడారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేస్తున్న ఈ రోజుల్లో, వృద్ధుల కోసం అత్యాధునిక కేర్ సెంటర్ నిర్మించడం గొప్ప విషయమని ప్రశంసించారు.

**విలువలతో కూడిన విద్యే లక్ష్యం**

"విద్యాశాఖ మంత్రిగా విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా, విలువలు, నైతికతతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత నాపై ఉంది. 'అమ్మకి చెప్పలేని పని ఏదీ చేయొద్దు' అనే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి మాట ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం కావాలి. అందుకే ఆయనకు కేబినెట్ హోదాతో సలహాదారు బాధ్యతలు అప్పగించాం. ఆయన సూచనలతో ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన పుస్తకాలను అందిస్తాం" అని లోకేశ్ వివరించారు. వృద్ధులు గౌరవంగా జీవించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలో ఎక్కడా లేని విధంగా వారికి రూ.4,000 పెన్షన్ అందిస్తున్నారని గుర్తు చేశారు.

**విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

విశాఖపట్నం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "రాష్ట్ర విభజన తర్వాత విశాఖ అభివృద్ధి మనందరి బాధ్యత. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను దేశంలోనే తొలి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మారుస్తాం. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో విశాఖను దేశంలోనే నంబర్ వన్ సిటీగా తీర్చిదిద్దుతాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను చంద్రబాబు అభివృద్ధి చేసిన తరహాలోనే విశాఖ అభివృద్ధిలోనూ కొత్త బెంచ్‌మార్క్ సృష్టిస్తామని అన్నారు.

**అపోహలు వద్దు.. పర్యావరణ పరిరక్షణే ముఖ్యం**

అభివృద్ధి విషయంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని లోకేశ్ అన్నారు. "ప్రజల ప్రయోజనాలకు, ప్రకృతికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమం చేపట్టదు. డేటా సెంటర్ల విషయంలో కొన్ని అపోహలున్నాయి. నేను వ్యక్తిగతంగా ఇంటెల్ డేటా సెంటర్‌ను పరిశీలించాను. విశాఖలో ఏర్పాటు చేసే డేటా సెంటర్లలో నీటి వినియోగాన్ని తగ్గించే ఎయిర్ కూలింగ్ వంటి ఆధునిక సాంకేతికతలకు ప్రాధాన్యం ఇస్తాం" అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అన్ని విషయాల్లో పర్ఫెక్ట్ అని చెప్పడం లేదని, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన చోట సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణు కుమార్ రాజు, ఫౌండేషన్ ఛైర్మన్ రొక్కమ్ శశి ప్రభ, హరే కృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు నిస్కించన భక్త దాస తదితరులు పాల్గొన్నారు.

# యూపీలో విషాదం.. బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుళ్లు, 11 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

చెలరేగిన మంటలు వరుస పేలుళ్లకు దారితీయడంతో 11 మంది సజీవ దహనం అయ్యారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పిప్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని మనౌరి బజార్‌లో జరిగిన ఈ దుర్ఘటనతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది.జిల్లా మేజిస్ట్రేట్ అమిత్ పాల్ శర్మ కథనం ప్రకారం, ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికార యంత్రాంగం, పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (చీణ=ఖీ), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ూణ=ఖీ) బృందాలను రంగంలోకి దించారు. ఇప్పటివరకు 11 మృతదేహాలను వెలికితీసినట్లు ఆయన ధ్రువీకరించారు. గాయపడిన ఐదుగురిని మెరుగైన చికిత్స కోసం ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూప్ రాణి నెహ్రూ (ూ=చీ) ఆసుపత్రికి తరలించారు.పేలుళ్ల తీవ్రతకు ఫ్యాక్టరీ భవనంతో పాటు సమీపంలోని కొన్ని నిర్మాణాలు కూడా కుప్పకూలాయి. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మేజిస్ట్రేట్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, వారి ఆస్తులను జప్తు చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు.ఈ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన పలువురు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని అన్నారు. క్షతగాత్రుల ప్రాణాలు కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. ప్రమాద స్థలంలో బంధువులు తమ వారి కోసం శిథిలాల మధ్య వెతుకుతున్న దృశ్యాలు, ఆసుపత్రుల వద్ద ఆత్మీయుల సమాచారం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు అక్కడి పరిస్థితికి అద్దం పట్టాయి.

# కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర: సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

నాడు చేసిన సంకల్పం.. నేడు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం.. కొండలు వస్తే తొలిచి ముందుకెళ్లాం. ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నాను. నిర్వాసితులు కూడా సంతోషంగా ఉండాలనేది నా ఆకాంక్ష. ఆర్థికంగా కష్టాలున్నా.. ఎక్కడా వెనకడుగు వేయలేదు. వాన కోసం ఆకాశం వైపు చూసిన రైతుల బాధలు చూశాం. బోరు వేస్తే నీళ్లు పడక అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబాలను చూశాం. పనులు దొరక్క ఊరు విడిచి వెళ్లిన కూలీలను చూశాం. ఇక ఆ పరిస్థితులు ఉండవు.

ఫ్లోరైడ్ అనే పదం మరచిపోతాం. 2019లో గొడ్డలి పార్టీ రాకతో వెలిగొండ ప్రాజెక్ట్‌కు గ్రహణం పట్టింది. 2024లో వెలిగొండకు పట్టిన గ్రహణం వీడింది. గత ప్రభుత్వంలో కేవలం 2.77 శాతమే పనులు చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి చెల్లింపులతో మోసం చేశారు. వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశామని డ్రామాలాడారు. ఫేక్ ప్రచారాలతో కరవు రైతుల జీవితాలతో ఆడుకున్నవారిని ఏమనాలి? ప్రధాని మోదీ సాయం.. మిత్రుడు పవన్ సహకారంతో ముందుకెళ్తున్నాం. కరవుతో పోరాడిన రైతన్నకు కృష్ణా జలాలతో స్వాగతం పలికాం. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టానికి ముగింపు. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. కరవుపై గెలవాలన్న సంకల్పంతో ముందడుగు వేశాం. కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర ఇది. 2024 ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్, నేనూ కలిసి రాష్ట్ర పునర్నిర్మాణంపై మాట ఇచ్చాం. మాపై విశ్వాసం ఉంచి ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యమిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి అన్నీ ప్రయోజనాలే.

**నీటి సమస్యకు పరిష్కారం.. నదుల అనుసంధానం..**

చేతగాకపోతే తప్పు లేదు.. చేశామని మోసం చేస్తేనే పెద్ద తప్పు. ఫేక్ మాటలు చెప్పేవారిని నిలదీయకపోతే అవే వాస్తవాలు అనుకుంటారు. ఆవేదనతో చెబుతున్నా.. ఫేక్ మాటలను సమర్థంగా తిప్పికొట్టాలి. నీటి సమస్యకు ఏకైక పరిష్కార మార్గం.. నదుల అనుసంధానం. నదుల అనుసంధానం జరగాలంటే.. ప్రధాని మోదీకే సాధ్యం. పోలవరం రాష్ట్రానికే జీవనాడి. పోలవరాన్ని 2027 మార్చి నాటికి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. రాబోయే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలో కూడా చేసుకోబోతున్నాం. గోదావరి నీళ్లు కూడా నల్లమలసాగర్‌కు రావాలి. ఉత్తర భారత్‌లో నదుల అనుసంధానానికి అనేక సమస్యలు పరిష్కరించారు. దక్షిణ భారత్‌లో కూడా గోదావరి, కావేరి అనుసంధానం చేయాలి. గోదావరి నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. వృథాగా వెళ్లే నీటిని దారిమళ్లిస్తే సంపద సృష్టించొచ్చు. నదుల అనుసంధానంతో దేశం సుభిక్షంగా ఉంటుంది. ఎల్లుండే పోలవరం ఎడమకాల్వ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకెళ్తున్నాం. ప్రతి నీటిబొట్టును భూగర్భ జలాలుగా మార్చుకోవాలి. నదుల అనుసంధానం జరిగితేనే మంచి భవిష్యత్తు ఉంటుంది.

నల్లమలసాగర్ నుంచి ప్రతిఇంటికి కుళాయి ద్వారా నీరిస్తాం. రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్ట్‌లో మార్కాపురాన్ని భాగం చేశాం. వెనుకబడిన ఈ ప్రాంతం పొరుగు జిల్లాలకు పోటీగా నిలుస్తుంది. వెలిగొండ తొలి దశతో ఆగము.. ఫేజ్ 2 కూడా 2028 నాటికి పూర్తి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రకు అందరూ సిద్ధమని సంకల్పించాలి. నాకు రాజకీయం అంటే ఎన్నికలు కాదు.. ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడం. ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తా. నెక్ట్స్ ఎన్నికల కోసం కాదు.. నెక్ట్స్ జనరేషన్ కోసం పనిచేస్తా. నా ఊపిరి ఉన్నంత వరకు తెలుగు జాతి కోసం కష్టపడతా. అందరం కలిసి తెలుగు జాతిని ప్రపంచంలోనే నంబర్ వన్ చేదాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రెండ్రోజుల పాటు పులివెందులలో జగన్ పర్యటన

వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో ఈ పర్యటన జరగనుంది. దివంగత మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో జగన్ పాల్గొననున్నారు.పర్యటన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జగన్ పులివెందుల చేరుకుంటారు. అనంతరం భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. ఆ రోజు రాత్రికి పులివెందులలోని తన నివాసంలోనే బస చేస్తారు.

ఇక సెప్టెంబర్ 2వ తేదీన ఉదయం పులివెందుల నివాసం నుంచి బయలుదేరి 7:45 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, తండ్రి సమాధి వద్ద నివాళులర్పిస్తారు. వర్ధంతి కార్యక్రమం పూర్తయిన అనంతరం జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రతీ ఏటా వైఎస్సార్ వర్ధంతి, జయంతి కార్యక్రమాలకు జగన్ హాజరై నివాళులు అర్పించడం తెలిసిందే.

# రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రులకు పూర్తిస్థాయి స్వేచ్ఛ లేదని అన్నారు. మంత్రులు తమ శాఖలపై పూర్తి అధికారం, హక్కులతో పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు. వారికి తగిన స్వేచ్ఛ ఇవ్వకపోతే రానున్న రోజుల్లో కొత్త సమస్యలు తెరపైకి వచ్చి ప్రభుత్వం ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని హెచ్చరించారు.మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను కూనంనేని తప్పుబట్టారు. రాజకీయాల్లో విధానాలపై విమర్శలు చేయడం సహజమేనని అన్నారు. అయితే ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో భూ సమస్యలపైనా కూనంనేని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటి ఎకరాల భూములను నిషేధిత జాబితాలో

పెట్టడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం అలసత్వంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు.నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# విజయ్ ప్రధాని అభ్యర్థిత్వం రగడ.. కాంగ్రెస్, డీఎంకే నేతల ఫైర్

తమిళనాడులో అధికార టీవీకే (తమిళగ వెట్రి కళగం) పార్టీ, ముఖ్యమంత్రి విజయ్‌ను 2029 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రస్తావిస్తుండడం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై డీఎంకేతో పాటు మిత్రపక్షమైన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందిస్తూ, వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఒకవేళ ఇదే ప్రచారం కొనసాగితే మంత్రివర్గం నుంచి వైదొలిగేందుకైనా వెనుకాడబోమని కాంగ్రెస్ హెచ్చరించడంతో ఈ వివాదం మరింత ముదిరింది.ఇటీవల తిరుప్పూర్‌లో నిర్వహించిన ఒక సమావేశంలో టీవీకే సీనియర్ నేత, రెవెన్యూ శాఖ మంత్రి కే.ఏ. సెంగొట్టయన్ మాట్లాడుతూ, విజయ్ కేవలం తమిళనాడుకే పరిమితం కాదని, దేశాన్ని సమర్థవంతంగా నడిపించగల సత్తా ఉన్న నాయకుడని కొనియాడారు. ఆయన స్థాయి ఎంజీఆర్, జయలలితలను మించి ఉంటుందని ప్రశంసించారు. అంతేకాకుండా, టీవీకే అంతర్గతంగా నిర్వహించిన ఒక సర్వే ప్రకారం ప్రధాని రేసులో నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ తర్వాత విజయ్ మూడో స్థానంలో ఉన్నారని ఆ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నాయి.ఈ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ లేదా ఇండియా కూటమి తరఫున రాహుల్ గాంధీయే ప్రధానమంత్రి అభ్యర్థి అని ఆ పార్టీ సీనియర్ నేత మాణికం ఠాగూర్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయానికి టీవీకే మద్దతు తెలపని పక్షంలో తమిళనాడు మంత్రివర్గం నుంచి కాంగ్రెస్ వైదొలిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. మరోవైపు, డీఎంకే నేత భారతి ఈ వ్యాఖ్యలను ఎద్దేవా చేస్తూ, "ఊహలకు హద్దులుండవు, రేపు విజయ్ ఏకంగా ఐక్యరాజ్యసమితి చీఫ్ అవుతారని కూడా అంటారేమో" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.మరో మిత్రపక్షమైన ఎండీఎంకే సైతం ఈ వాదనను వ్యతిరేకించింది. ఇండియా కూటమికి రాహుల్ గాంధీ మాత్రమే ప్రధానమంత్రి అభ్యర్థి అని, టీవీకే నేతలు ఇటువంటి ప్రచారాలను కట్టిపెట్టాలని సూచించింది. వెరసి, '2029లో విజయ్ ప్రధాని' అనే నినాదం తమిళనాడు అధికార కూటమిలో తీవ్ర చర్చకు దారితీయడమే కాకుండా, మిత్రపక్షాల మధ్య పొడచూపిన విభేదాలను బహిర్గతం చేస్తోంది.

# పౌరసేవల్లో డేటా అనలటిక్స్.. పాలనలో కొత్త శకానికి చంద్రబాబు శ్రీకారం

- మొదటి పేజి తరువాయి

తన క్యాంపు కార్యాలయంలో 'రియల్ టైమ్ గవర్నెన్స్' (ఆర్టీజీ)పై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం, అల్లూరి విమానాశ్రయం వంటి కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారని, ఇదే స్ఫూర్తిని ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ కొనసాగించి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు.రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటివరకు తాను 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో 20 సార్లు పాల్గొన్నానని గుర్తుచేశారు. ఇదే క్రమంలో సంక్షేమ హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. ప్రతి నెలా మొదటి ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులను హాస్టళ్లకు ఆహ్వానించి, అక్కడి పరిస్థితులు, భోజనం, తాగునీటి సౌకర్యాలపై వివరించాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయన్నారు. అదేవిధంగా అన్నా క్యాంటీన్ల ద్వారా అన్నార్తులకు సాయం అందించే దాతలను గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ప్రభుత్వంలోని అన్ని శాఖలు తమ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అందించాలని చంద్రబాబు ఆదేశించారు. రెవెన్యూ సహా అన్ని విభాగాలు ధ్రువపత్రాలను

ఆన్‌లైన్‌లోనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీకృత సేవల విధానం ద్వారా ప్రజలకు వేగంగా నిర్ణయాలు అందేలా చూడాలని అన్నారు. పనితీరు ఆధారంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో బాధ్యులకు ర్యాంకులు ఇవ్వాలని, లోటుపాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని సరిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.

వ్యవసాయ రంగంలో 'అవేర్' (ూాఔూ=జు) వేదిక ద్వారా రాష్ట్రంలోని సాగు పరిస్థితిని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి, రైతులకు అవసరమైన సూచనలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రకృతి సేద్యం చేసే రైతులను పూర్తిస్థాయిలో ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.70 లక్షల ఎకరాల భూమిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సింధు జలాలపై తీర్పు..

## కోర్టుకు ఆ పరిధిలేదన్న భారత్

- మొదటి పేజి తరువాయి

బ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడానికి న్యూఢిల్లీ చెప్పిన కారణం సహేతుకంగా, రద్దుకు సమర్థనీయంగా లేదని పేర్కొంది. జలాల ఒప్పందం పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించింది. అలాగే, జమ్మూకశ్మీర్‌లో నిర్మిస్తున్న హైడ్రోఎలక్ట్రిక్ పనులపై పరిమితులు విధించింది. దీనిపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించింది. ఈ మధ్యవర్తిత్వ న్యాయస్థానం చట్టవిరుద్ధంగా ఏర్పాటైందని, భారత్ సార్వభౌమ నిర్ణయాలపై తీర్పు చెప్పే అర్హత గానీ, అధికార పరిధి గానీ దానికి లేదని స్పష్టంచేసింది. ఈ కోర్టును మొదటి నుంచీ భారత్ గుర్తించలేదని, దాని విచారణలకు ఎప్పుడూ హాజరుకాలేదని తెలిపింది. కాబట్టి ఆ న్యాయస్థానం ఇచ్చే తీర్పులు ఏవీ చెల్లవని, భారత్ చేపట్టే ప్రాజెక్టులపై వాటి ప్రభావం ఉండదని తేల్చిచెప్పింది.

**ఏమిటీ ఒప్పందం?**

సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. సింధు నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ మద్దతు ఇస్తోందనే కారణంతో 2025 ఏప్రిల్‌లో భారతదేశం ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఉగ్రవాదాన్ని శాశ్వతంగా అణచివేసే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ ఉండదని భారత్ స్పష్టం చేసింది.

# ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ..

## యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి చర్చలు

- మొదటి పేజి తరువాయి

ఫిబ్రవరిలో ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మోదీ, పెజెష్కియాన్ ముఖాముఖిగా సమావేశం కావడం ఇదే తొలిసారి.

ఇరువురు నేతలు ఏ అంశాలపై చర్చించారనే విషయం పూర్తిగా వెల్లడికాలేదు. అయితే హర్మూజ్ జలసంధిపై ఇరాన్ విధించిన దిగ్బంధం చర్చల్లో ప్రస్తావనకు వచ్చి ఉండొచ్చని తెలుస్తోంది. కిర్గిజిస్థాన్ పర్యటన తొలి దశలో మోదీతో పెజెష్కియాన్ సమావేశమై చర్చలు జరిపినట్లు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది. బిష్కెక్ బయలుదేరే ముందు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. అయితే తమపై జరిగే దాడులకు బలంగా, దృఢంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో అస్థిరత అన్ని దేశాలకు నష్టమేనని అన్నారు. ఆర్థిక, భద్రతా లక్ష్యాల కోసం దేశాల మధ్య సహకారం అవసరమని పేర్కొన్నారు.అర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ అయ్యారు. రక్షణ, ఆర్థికం, ఔషధాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి, విద్య రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచే అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అర్మేనియాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు.తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ కానున్నారు. కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ఆరో ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలోనూ మోదీ పాల్గొననున్నారు.

# పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

- మొదటి పేజి తరువాయి

పాటించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్, వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# శిథిలావస్థలో గంగవరం జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం

## మరమ్మతులు చేపట్టాలి లేదా నూతన భవనం నిర్మించాలి

## జిల్లా కలెక్టర్‌కు పూర్వ విద్యార్థుల వినతి








**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 31**: గంగవరం జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనల మధ్య విద్యాభ్యాసం, బోధన కొనసాగిస్తున్నారని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల భవనానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని లేదా నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు సోమవారం రంపచోడవరం లో జరిగిన పి జి ఆర్ ఎస్ లో వినతిపత్రం సమర్పించారు.

గంగవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 30 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, దీనిపై అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు.

పూర్వ విద్యార్థులు తమ వినతిపత్రంలో మాట్లాడుతూ, తాము 1994--95 విద్యా సంవత్సరంలో గంగవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి ఉత్తీర్ణులయ్యామని తెలిపారు. ప్రస్తుతం తాము వివిధ వృత్తుల్లో స్థిరపడ్డామని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 104 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, ఎనిమిది మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంలో 65 మంది విద్యార్థులు ఉండగా, ఉపాధ్యాయుల కృషితో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య 104కు పెరిగిందని తెలిపారు.

అయితే పాఠశాల భవనం పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయని, దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎవరిపై పెచ్చులు ఊడిపడతాయోనన్న ఆందోళనతో పాఠశాలలో విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఎలాంటి ప్రమాదం సంభవించకముందే అధికారులు స్పందించి పాఠశాల భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. అవసరమైన మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని, మరమ్మతులకు వీలు లేని పరిస్థితి ఉంటే నూతన పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను పూర్వ విద్యార్థులు కోరారు.

పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని గంగవరం జెడ్పీ ఉన్నత పాఠశాల భవన సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని పూర్వ విద్యార్థులు కోరారు.

# సోమవారం కలెక్టరేట్‌లో 164 అర్జీలు స్వీకరణ




- సచివాలయాల్లో ప్రతి పని దినం సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్టు 31:**సచివాలయ కార్యాలయాల్లో ప్రజల నుంచి అర్జీలు, వినతులను స్వీకరించేందుకు ప్రతి పని దినం సాయంత్రం 3.00 గంటల నుంచి 5.00 గంటల వరకు సంబంధిత సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను స్థానిక స్థాయిలోనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు కార్యక్రమంలో భాగంగా పీజీఆర్ఎస్ ను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆమేరకు డివిజన్, మండల పరిధిలో అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పని దినం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 5.00 గంటల వరకు సంబంధిత అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల్లో తప్పనిసరిగా ప్రజలకి అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సందేహాలు, ఇతర అంశాలను నేరుగా సిబ్బంది దృష్టికి తీసుకువచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పీజీఆర్ఎస్ సమయంలో సంబంధిత సిబ్బంది కచ్చితంగా తమకు కేటాయించిన ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండాలని, ప్రజల నుంచి వచ్చే అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సిబ్బంది హాజరు, ప్రజలకు అందుబాటులో ఉన్న తీరును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విధులకు గైర్హాజరు కావడం, కేటాయించిన స్వర్ణ గ్రామం లేదా వార్డులో అందుబాటులో లేకపోవడం, పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే సిబ్బందిపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 164 అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా రెవెన్యూ(రెవెన్యూ క్లినిక్) 65, పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి 41, హోం 22, పురపాలక పరిపాలన అండ్ పట్టణాభివృద్ధి 10, పరిశ్రమలు అండ్ వాణిజ్యం 6, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి అండ్ మత్స్యశాఖ 2 అర్జీలు అందగా, మహిళా సంక్షేమం, సాంఘిక సంక్షేమం, వ్యవసాయం, ఇంధన, వైద్య ఆరోగ్య, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు, పర్యావరణం, జలవనరులు తదితర శాఖలకు కలిపి 18 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ కే.ఆదిత్య శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.భాస్కర్ రెడ్డి, డీఎస్పీ ఏ.శివ ప్రియ, డీడీవో కే.రత్న కుమారి, సీపీఓ ఎల్.అప్పలకొండ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉండేలా, ప్రతి అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరోసారి స్పష్టం చేశారు.

# విధి నిర్వహణలో పిడుగు వెంకట నారాయణ సేవలు చిరస్మరణీయం

- పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం
- కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ అభినందనలు

రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 31: ప్రభుత్వ సేవలో 38 సంవత్సరాల పాటు అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలందించిన పిడుగు వెంకట నారాయణ సేవలు చిరస్మరణీయమని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో డీడీఓ, రంపచోడవరం మరియు జిల్లా ఎస్‌జీఎస్‌డబ్ల్యూ అధికారి ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్న పిడుగు వెంకట నారాయణ పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ హాజరై పిడుగు వెంకట నారాయణను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి పదవీ విరమణ సందర్భంగా అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా ఎక్కడ విధులు నిర్వహించినా ప్రజలకు మంచి సేవలు అందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మంచి పేరు నిలిచిపోతుందని అన్నారు. 38 సంవత్సరాల సుదీర్ఘ ప్రభుత్వ సేవలో పిడుగు వెంకట నారాయణ అంకితభావంతో పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు.

నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లాలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, అధికారుల మధ్య సమన్వయం సాధించి పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవాన్ని నూతన జిల్లాలో సమర్థవంతంగా వినియోగించి ప్రజా సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియేనని, అయితే పోలవరం జిల్లా ప్రజలకు వివిధ రకాల సేవలు అందించిన ఒక అధికారి పదవీ విరమణ చేయడం కొంత బాధాకరంగా ఉందన్నారు. పదవీ విరమణ అనంతరం భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.

జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పిడుగు వెంకట నారాయణ ప్రభుత్వ సేవలో సుదీర్ఘ అనుభవాన్ని సొంతం చేసుకుని అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. విధుల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా దృక్పథం, సహచర అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేసే తీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు.

ప్రభుత్వ ఉద్యోగంలో కార్యాలయ సహాయక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరైనా ప్రజలకు మంచి పనులు చేసి సేవలందిస్తే వారికి ప్రజల్లో చిరస్థాయి గుర్తింపు లభిస్తుందని అన్నారు. పదవీ విరమణ పొందిన వెంకట నారాయణ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

### 38 ఏళ్ల సుదీర్ఘ సేవా ప్రస్థానం

నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన పిడుగు వెంకట నారాయణ 23 సంవత్సరాల వయస్సులో 1989 జనవరి 12న సీపీఓ కార్యాలయంలో ఏఎస్ఓగా ప్రభుత్వ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం 2003 బ్యాచ్ గ్రూప్-1 పరీక్షలో విజయం సాధించి నెల్లూరు జిల్లాలో ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. తన సుదీర్ఘ ప్రభుత్వ ఉద్యోగ ప్రస్థానంలో పీడీ, డీఆర్‌డీఏ, డీపీఓ, సీఈఓ, డిప్యూటీ సీఈఓ, పీడీ మెప్మా, పర్చూరు ఈఆర్ఓ, కొండపి అసెంబ్లీ నియోజకవర్గం ప్రత్యేక అధికారి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాజెక్టు అధికారి, డీడీఓ రంపచోడవరం, జిల్లా ఎస్‌జీఎస్‌డబ్ల్యూ అధికారి ఇన్‌చార్జి తదితర కీలక హోదాల్లో విధులు నిర్వహించారు. కోవిడ్-19 క్లిష్ట సమయంలో కూడా కొండపి అసెంబ్లీ నియోజకవర్గం ప్రత్యేక అధికారిగా సేవలందించారు.

ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న పిడుగు వెంకట నారాయణ మాట్లాడుతూ తన సుదీర్ఘ ప్రభుత్వ ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం, పరస్పర సహకారంతోనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలిగామని పేర్కొన్నారు.

ముఖ్యంగా రంపచోడవరం, నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లాలో విధులు నిర్వహించిన సమయంలో అధికారులు, సిబ్బంది అందించిన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించేందుకు నిరంతరం కృషి చేశానని తెలిపారు.

ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది పిడుగు వెంకట నారాయణను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా, ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ అహ్మద్ షరీఫ్,



డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, డోమా ప్రాజెక్టు డైరెక్టర్ రాంప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, సీపీఓ వెంకట్రావు, డివిజనల్ పంచాయతీ అధికారి ఎర్రంశెట్టి రాజు, ఈఈలు ఐ. శ్రీనివాసరావు, అచ్యుతరావు, ఎంపీడీవోలు ప్రసాద్, సాల్మన్ రాజ్, లక్ష్మణరావు, డిప్యూటీ ఎంపీడీవోలు హరిబాబు, గోపి, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా రవాణా అధికారి రాజేష్ కుమార్, సీడీపీఓలు క్రాంతి కుమారి, ప్రత్యూష, డీఈలు భవాని, సుబ్బారావు, రమేష్, సాలెం రాజ్, నరేగా ఏపీవో సురేష్, చవళం తమన్నా దొరతో పాటు డీడీఓ కార్యాలయం, జిల్లా పంచాయతీ కార్యాలయం, డివిజనల్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వెంకట నారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బావాజీపేట పోలవరం కెనాల్ బ్రిడ్జిపై రాడ్లు బయటకు - ఏడాదిగా అధికారుల నిద్ర!




**వాహనదారులకు మృత్యు గుంత..!!!!**

**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 31:--**గోకవరం మండలం బాలాజీపేట సమీపంలో జాతీయ రహదారి ఎన్ ఎచ్ -516ఇ పై ఉన్న పోలవరం కెనాల్ బ్రిడ్జి నేడు వాహన దారులకు మృత్యు గుంతగా మారింది. జత చేసిన ఫోటోలో కనిపిస్తున్న దృశ్యమే అధికారుల నిర్లక్ష్యానికి, కాంట్రాక్టర్ నాణ్యత లోపానికి ప్రత్యక్ష సాక్ష్యంగా చెప్పొచ్చు.ఈ బ్రిడ్జిపై స్లాబ్ పైభాగంలో సుమారు 4 అడుగుల వెడల్పు, 6 అడుగుల పొడవు మేర కాంక్రీట్ పూర్తిగా ఊడిపోయి లోపల ఉన్న 12 ఎమ్ ఎమ్ ఇనుప మెష్ బయటకు వచ్చింది. ఈ సమస్య ఏడాది క్రితమే మొదలైందని స్థానికులు చెబుతున్నారు. 5,,6 నెలల క్రితం మొక్కుబడిగా మరమ్మతులు చేసినా నాసిరకం సిమెంట్, తక్కువ కవరింగ్ కారణంగా మళ్ళీ అదే పరిస్థితి తలెత్తిందని బాటచారులు ఆరోపిస్తున్నారు.భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు రోజూ ఈ మార్గంలో వందల సంఖ్యలో వెళ్తాయి. టైర్లు ఈ రాడ్లకు తగిలితే పంక్చర్, అదుపుతప్పి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వర్షం పడితే బైక్ లు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది. కెనాల్ బ్రిడ్జి కావడంతో కింద నుండి నీరు వెళ్తుంది, పై స్లాబ్ బలహీనమైతే మొత్తం బ్రిడ్జికే ముప్పు ఏర్పడనుంది.నీటిపారుదల శాఖ కెనాల్ నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించాలి.జాతీయ రహదారుల శాఖ (ఎన్ ఎచ్ -516 ఈ ) రహదారి భద్రత వీరి బాధ్యత. గుంతను చూసి కూడా బారికేడ్లు పెట్టలేదు. దీనినిబట్టి ఈ రెండు శాఖల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని పలువురు నిపుణులు ఆరోపిస్తున్నారు.లక్షల రూపాయలు ఖర్చు చేసి వేసిన రోడ్డు ఏడాది కూడా నిలవకపోవడం వెనుక బిల్లుల కోసం చేసిన హడావుడి పనులే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఎస్ ఈ , ఈ ఈ ఎన్ ఎచ్ -516 ఈ తక్షణం సంయుక్త తనిఖీ చేసి, నాణ్యత లోపానికి కారణమైన కాంట్రాక్టర్ పై చర్య తీసుకుని,48 గంటల్లో శాశ్వత మరమ్మతులు చేయాలని బాలాజీపేట, గోకవరం రైతులు, వాహన దారులు డిమాండ్ చేస్తున్నారు.



# గుమ్మలదొడ్డిలో ఆస్సాగో ఇథనాల్ ఫ్యాక్టరీకి పట్టని రైతుల గోస










* ఆస్సాగో ఇథనాల్ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణ నివేదిక బహిర్గత పరచండి.?
* మానవ హక్కుల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బత్తిన డిమాండ్.?

**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 31 :–** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మలదొడ్డి రెవెన్యూ పరిధిలో ఉన్న ఆస్సాగో ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది ఐదు గ్రామాల ప్రజలు గత మూడేళ్లుగా రాస్తారోకోలు,రోడ్డుపై బైఠాయింపులు, నిరాహార దీక్షలు, పోలీసు దాడులు, అక్రమ కేసులు ఎదుర్కొంటున్నా పట్టించుకున్న నాథుడే లేడు. ప్రస్తుతం ఈ అంశం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జాతీయ హరిత ట్రైబ్యునల్ ( ఎన్ జి టి )లో విచారణలో ఉండగానే, యాజమాన్యం తన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి రహస్యంగా పావులు కదపడం ఇప్పుడు పెద్ద వివాదంగా మారింది.

జూలై 14 న ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి ప్రజా అభిప్రాయ సేకరణ పేరుతో నోటిఫికేషన్ – ఈ నోటిఫికేషన్పై ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అధికారులు మౌన నాటకంతో ప్రజాభిప్రాయ సేకరణ పోలీసుల మధ్య జరిగింది.ఫ్యాక్టరీ విస్తరణకు అనుమతి కోసం యాజమాన్యం ప్రభుత్వానికి లేఖ రాయగా, కాకినాడ రీజినల్ కాలుష్య నియంత్రణ బోర్డు జూలై 14 న ప్రజాభిప్రాయ సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చింది. నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులు గోకవరం మండలం లోని గుమ్మలదొడ్డి, అచ్యుతాపురం, వెదురుపాక, బావాజీపేట, గోకవరం లో దండోరా వేయించి, ప్రజలకు అవగాహన కల్పించి, జన సమీకరణ చేయాలి కానీ అధికారులు కనీసం పట్టించుకోకుండా, ఈ విషయాన్ని బయటకు రాకుండా తొక్కి పెట్టారు.ఇది ప్రజాభిప్రాయ సేకరణ చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘించడమేఅని పలువురు అభిప్రాయ పడుతున్నారు.


బత్తిన వి వి రామకృష్ణ
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు

**పోలీసు బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ:––**

ఈ విషయాన్ని జాతీయ హరిత ట్రైబ్యునల్ ( ఎన్ జి టి ) లో పోరాడుతున్న జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రముఖ అడ్వకేట్ మరోటి శివ గణేష్ ప్రజాభిప్రాయ సేకరణ జరగనుందని ఆన్లైన్ లో గుర్తించి, గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతే, అధికార యంత్రాంగం పోలీసుల సహకారంతో ఆ సమావేశాలను అడ్డుకుంది. జూలై 14న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ అయితే పూర్తిగా పోలీసు బందోబస్తు మధ్య జరిగింది. అక్కడికి వచ్చిన సుమారు 500 మంది రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు ముక్తకంఠంతో ఒక్కటే చెప్పారు సార్ – మాకు సామర్థ్యం పెంపు వద్దు, అసలు ఈ ఫ్యాక్టరీయే వద్దు. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయి, పంటలు ఎండిపోతున్నాయి, చర్మ వ్యాధులు, గర్భిణీ స్త్రీ లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని శ్వాసకోశ వ్యాధులతో అల్లాడి పోతున్నాము అని వేదిక మీదే కాలుష్య నియంత్రణ అధికారుల వేదిక వద్ద తమ వాదనను బహిర్గతంగా వినిపించి అనంతరం వినతి పత్రాలు ఇచ్చారు. ఆ విజ్ఞాపనతో కూడిన వినతి పత్రాలు లోని సారాంశాన్ని అధికారులు "పరిగణలోకి తీసుకుంటాము" అని వెళ్లి ఇప్పటికి 45 రోజులు గడిచినా, ఆ నివేదిక ఏమైందో, ఏ నిర్ణయం తీసుకున్నారో బహిర్గతం చేయలేదు. ఇది పచ్చి రహస్య పాలనలా ఉందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

**జీరో వేస్టేజ్ అంటూ బోగస్ డ్రామా – 2 ఎకరాల్లో వ్యర్థపు చెరువులు**

ఫ్యాక్టరీ యాజమాన్యం అధికారులకు "మాది జీరో వేస్టేజ్, జీరో లిక్విడ్ డిశ్చార్జ్" అని నమ్మబలుకుతోంది. కానీ వాస్తవం వేరే ఉంది. ప్రధాన రహదారి పక్కన, ప్రభుత్వ చెరువుకు ఆనుకుని సుమారు 2 ఎకరాల రైతు భూమిని కొని, అందులో పెద్ద పెద్ద చెరువులు తవ్వి, వ్యర్థ జలాలను అందులో నింపుతున్నారు. దాని నుండి వచ్చే భరించలేని దుర్వాసన గుమ్మలదొడ్డి, అచ్యుతాపురం, వెదురుపాక, బావాజీపేట గ్రామాల ప్రజలనే కాదు, ఆ దారిన వెళ్లే ప్రతి ఒక్కరి ముక్కు పగలగొడుతోంది. ఇదేనా జీరో వేస్టేజ్ అంటే అని పలువురు ప్రశ్నిస్తున్నారు.




పైగా ఈ ఫ్యాక్టరీకి దక్షిణం గోడను ఆనుకుని ఐ ఓ సీ ఎల్ , తూర్పున 10 మీటర్లలో హెచ్ పి సి ఎల్ –వి వి ఎస్ పి ఎల్ మెయిన్ పైప్ లైన్ టెర్మినల్స్ ఉన్నాయి. ఇది పెద్ద మానవ బాంబు లాంటివి ఇవన్నీ ఉన్న చోట ఏర్పాటు చేసారు ఇది అనుమతినిచ్చిన అధికారులకు కనిపించలేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో జరగరాని ఏదైనా జరిగితే దాని ప్రభావంతో ఐఓసీఎల్ హెచ్పీసీఎల్ ఒక అగ్నిపర్వతం అయ్యే ప్రమాదం ఉంది అది కూడా కనీసం గ్రహించలేదా అంటూ ప్రాణాల గుప్పెట్లో పెట్టుకుని స్థానిక గ్రామ ప్రజలు గళం విప్పుతున్నారు.

**మానవ హక్కుల ఫౌండేషన్ రంగంలోకి:–**

ఈ ఆస్సాగో ఇథనాల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ నివేదిక బహిర్గత పరచాలని మానవ జీవనానికే పెను సవాల్గా మారిన ఈ ఫ్యాక్టరీని మూసివేయాలని జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ మరియు మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన వీర వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో మరో పోరాటం మొదలై ట్టడానికి సిద్ధపడుతున్నారు . "జూలై 14 ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలి, ఫ్యాక్టరీ విస్తరణను ఆపాలి, అసలు ఫ్యాక్టరీయే ప్రజలకు వద్దు అని చెప్పిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి" అని ఆయన డిమాండ్ చేస్తున్నారు.అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి, ఈ రహస్య నివేదికను బయటపెట్టి, 2000 మంది రైతుల ఆవేదనను అర్థం చేసుకోవాలని సామాజికవేత్తలు కోరుతున్నారు.




## కార్పొరేషన్ పీజీఆర్ఎస్ కు 17 వినతులు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 31:**అధికారులు తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించా లని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. తమ సమస్యలు పరిష్కారమ వుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిశీలించి పరిష్కరిస్తేనే, అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తారన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 17 అర్జీలు రాగా వీటిలో ఇంజనీరింగ్ కి 5, రెవెన్యూకి ఒకటి, టౌన్ ప్లానింగ్ కి 6, హౌసింగ్ కి 3, పబ్లిక్ హెల్త్ కి రెండు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు.

**కారుణ్య నియామక పత్రాలు అందజేత...**

నగరపాలక సంస్థ లో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులు ముగ్గురికి కారుణ్య నియామకాలపై కమిషనర్ రాహుల్ మీనా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇద్దరికి జూనియర్ అసిస్టెంట్, ఒకరికి పబ్లిక్ హెల్త్ వర్కర్ గా కారుణ్య నియామక పత్రాలు అందజేత చేశారు. సీనియర్ల వద్ద మెళుకువలు నేర్చుకుని సంస్థ పురోభి వృద్ధికి తోడ్పడాలన్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించి, అధికారుల మన్ననలు పొందాలన్నారు.

## సంచార జాతుల అభ్యున్నతే బీజేపీ లక్ష్యం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** సంచార , అర్ధ సంచార విముక్తి దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు.

స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద సంచార జాతుల కుల సంఘాల నాయకులు , సంచార జాతి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు.

స్థానిక కంబాల చెరువు సెంటర్ నుండి పుష్కర్ ఘాట్ వరకూ సంచార జాతుల కళాకారులతో కలిసి బీజేపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కళలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లా డుతూ సంచార జాతుల చరిత్రకు దేశంలో ఉన్న స్థానాన్ని గౌరవించేది బిజెపి మాత్రమేనన్నారు. మిగతా రాజకీయ పార్టీలకు వీటిపై కనీస అవగాహనా కూడా లేదని,సంచార జాతుల చరిత్ర లో స్వాతంత్ర్య వీరులు ఉన్నారన్నారు. కళాకారులు , సంస్కృతి పరిరక్షకులు,దేశం కోసం పోరాడినవారు, వలస ప్రయాణిస్తూ తమ కళలను, సంప్రదాయాలను, జానపద వారసత్వాన్ని కాపాడిన సమాజం సంచార సమాజమన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో డి. ఎన్. టి ,ఎన్ టి , సమాజాల సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత పెరిగిందన్నారు.

భారతీయ జనతా పార్టీ సంచార విముక్త జాతుల దివాస్ కార్యక్రమాన్ని సంచార జాతులు – సదాచార వారసులు – సంస్కృతిక వారదులని చాటుతూ "స్ఫూర్తి" కార్యక్రమం నిర్వహిస్తు న్నదని తెలిపారు. సంచార, అర్ధసంచార, విముక్త జాతులను సంఘటితం చేయడానికి "స్ఫూర్తి" కార్యక్రమాన్ని బీజేపీ ఓ. బి. సి మోర్చా నేత్రుత్వంలో నిర్వహిస్తోందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్ , బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురగంటి సతీష్ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ , అడబాల రామకృష్ణ ,ఓబీసీ మోర్చా నాయకులు మన్నెం శ్రీనివాస్ , ఎన్. వి బి.ఎన్.ఆచారి , అత్తిలి ఈశ్వర్ , కొండపల్లి చిన్నారావు ,మువ్వల మహేష్ ,టెక్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల హక్కుల సాధన కోసం దశలవారీ ఉద్యమం

**జిల్లా కలెక్టర్ కి ఏపీజేఏసీ , ఉద్యోగ సంఘాల మెమొరాండం**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఆగస్టు 31:**ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవం, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం ఏపీజేఏసీ అమరావతి ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసి ఉద్యమ కార్యాచరణకు సంబం ధించిన మెమొరాం డాన్ని అందజేశారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం రాష్ట్ర స్థాయిలో ఏపీజేఏసీ అమరావతి రూపొందించిన ఉద్యమ కార్యాచరణను జిల్లాలో చేపట్టనున్నట్లు సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.

ఉద్యమంలో భాగంగా ఆగస్టు 31న జిల్లా కలెక్టర్లకు పీజీఆర్ఎస్ లో ఉద్యమ నోటీసులు అందజేయడం, సెప్టెంబర్ 1న "సీఎం సార్.. మా డబ్బులు మాకివ్వండి" అనే నినాదంతో సెల్ఫోన్ డీపీలు ఏర్పాటు చేసి నిరసన తెలియజేయడం, సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హ్యాండ్ టు హ్యాండ్ ద్వారా కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం, సెప్టెంబర్ 3 నుంచి 5 వరకు భోజన విరామ సమయంలో నిరసనలు నిర్వహించడం, సెప్టెంబర్ 11న జిల్లా కేంద్రంలో కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి తదుపరి ఉద్యమ కార్యాచరణపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.రెండో దశలో సెప్టెంబర్ 15 నుంచి 26 వరకు ప్రభుత్వ నిబంధనల మేరకు వర్క్ టు రూల్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 15 నుంచి 22 వరకు సోషల్ మీడియాలో డీపీలు, ఫొటోలు, రీల్స్ ద్వారా ప్రచారం, సెప్టెంబర్ 15 నుంచి 25 వరకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయడం, సెప్టెంబర్ 17న నల్ల కండువాలతో నిరసన, మానవహారం నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 23న కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల వద్ద ధర్నాలు, సెప్టెంబర్ 26న ఉద్యోగుల కుటుంబ సభ్యులతో కలిసి "మా డబ్బులు మాకివ్వండి" నినాదంతో ధర్నాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం మూడో దశలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బాపిరాజు, ఏపీజేఏసీ అమరావతి విమెన్ వింగ్ చైర్పర్సన్ ఎం. నాగలక్ష్మి, మెన్ విభాగం సెక్రటరీ శివ, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు ఎంప్లాయీస్ యూనియన్ ల ప్రతినిధులు సెక్రటరీ సురేష్, హెచ్ఎం అసోసియేషన్, మున్సిపల్ అసోసియేషన్, అవుట్సోర్సింగ్ అసోసియేషన్, నాలుగో తరగతి ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## కాకర్ల సత్యేంద్రకు తగిన గుర్తింపు ఇవ్వాలి: కార్యకర్తలు, అభిమానుల ఆకాంక్ష



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 31:**కొవ్వూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, గత 2024 ఎన్నికల్లో కూటమి భారీ విజయానికి అహర్నిశలు శ్రమించిన టీడీపీ యువగళం సభ్యులు, అన్నదేవరపేట గ్రామానికి చెందిన కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ కు పార్టీలో తగిన ప్రాధాన్యత కలిగిన పదవి ఇచ్చి గౌరవించాలని నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు. నియోజకవర్గంలో "టీడీపీ యువగళం" అనగానే అందరికీ ముందుగా గుర్తుకొచ్చే పేరు కాకర్ల సత్యేంద్ర. గత ఎన్నికల సమయంలో అన్నదేవరపేటలో వంద శాతం గృహాలను సందర్శించి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కూటమి విజయానికి ఆయన క్షేత్రస్థాయిలో విశేష ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోనే అత్యంత వేగంగా వంద శాతం ప్రచారాన్ని పూర్తి చేసి, రికార్డు సృష్టించడంలో సత్యేంద్ర నాయకత్వంలోని యువగళం బృందం కీలక పాత్ర పోషించింది. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా నిరంతరం ప్రజల్లో ఉంటూ, ఇటీవల కొవ్వూరు, దొమ్మేరు ప్రాంతాల్లో నిర్వహించిన మాజీ శాసనసభ్యులు పెండ్యాల వెంకట కృష్ణారావు(కృష్ణబాబు) విగ్రహాల ఆవిష్కరణ వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తన సేవాతత్వాన్ని చాటుకుంటున్నారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే కాకర్ల సత్యేంద్ర వంటి నిబద్ధత గల యువ నాయకుడికి పార్టీలో సరైన గుర్తింపునిచ్చి, మంచి పదవిని అప్పగిస్తే కొవ్వూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని స్థానిక శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయమై పార్టీ అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో త్వరితగతిన ప్రజా సమస్యలు పరిష్కారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 31:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నరసింహ కిషోర్ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలని తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి, ఫిర్యాధిదారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్ పలు పిటిషన్లను పరిశీలించి, బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. సోమవారం జరిగిన పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం" కార్యక్రమానికి 42 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసుల, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు కలవు.ద

## రెండు బైకులు ఢీ ఇద్దరికీ గాయాలు






**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఆగస్టు 31;** రెండు బైకులు ఢీకొనడంతో ఒకరికి నదుం మీద గాయాలు కాగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికు లు తెలిపిన వివరాలు ప్రకారం అశ్వరావుపేట నుండి జీలుగుమిల్లి కి వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని వెనక నుండి మరో ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టడంతో రక్తస్రావం అయింది .జీలుగుమిల్లిలో సోమవారం జాతీయ రహదారిపై పామాయిల్ కాటా వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది . 108 వాహనంలో జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరిని తరలించి ప్రథమ చికిత్స చేశారు తీవ్ర గాయాలు పాలైన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు మణికంఠేశ్వర్, పవన్ కుమారులు తెలిపారు తీవ్రగాయాలు గాయాల పాలైన వ్యక్తి కుకునూరు మండలానికి చెందిన వాడిగా , గాయాలు పాలైన మహిళ జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారుయ

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం -- ఆత్మీయ వీడ్కోలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 31:**
తూర్పుగోదావరి జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన సబ్ ఇన్స్పెక్టర్లు బీరం సాయి రామ్, కె.వెంకటేశ్వరరావు, మాడ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ లు నీలాతి రాంబాబు, మంటిన శ్రీనివాస్ రాజు లకు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖకు వీరు అందించిన విలువైన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా వారికి ఏవైనా వ్యక్తిగత లేదా శాఖాపరమైన సమస్యలు ఎదురైనా, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, నార్త్ జోన్ డిఎస్పి సి.హెచ్.జీవన, సౌత్ జోన్ డిఎస్పి శివ ప్రియ, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి బి.రామకృష్ణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ పి.ఈ.పవన్ కుమార్ రెడ్డి, ఆర్ఐ(వెల్ఫేర్) పి.సంజీవ్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## నగర చరిత్ర కు కళంకం తెస్తున్న పాలకులు - అధికారుల తీరు

- గోదావరి కాలుష్యం పై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?
- మీడియా సమావేశంలో ఆర్ పి సి అధ్యక్షుడు
- మేడా విమర్శ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 31:**చారిత్రాత్మక, సాహితి, సంస్కృతి పరంగా పేరు పొందిన నగరానికి పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి కళంకం తెస్తుందని
రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ధ్వజ మెత్తారు. అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన వారాంతపు సమావేశంలో మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ, నగరంలో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని, వ్యాపార పార్టీల రాజకీయ దాహానికి యువతను మాదక ద్రవ్యలకు బానిసలుగా మారుస్తున్నారని విమర్శించారు. నగరంలో డా. ప్రియాంక ఘటన, వరసగా జరిగిన పాశవిక హత్యలు, నేరాలు నగర ప్రతిష్టకు మాయని మచ్చగా మారాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేరాలకు మాదక ద్రవ్యాలు లభ్యత, పోలీస్ నిఘా వైఫల్యం, ఉన్నత అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని విమర్శించారు.
మహిళలు సైతం మద్యం మత్తులో నేర ఘటనలకు దిగడం నగర ప్రతిష్టను మరింతగా దిగజార్చిందని వాపోయారు.

**గోదావరి కాలుష్యం పై ప్రభుత్వం చర్యలు ...**

వచ్చే 2027 గోదావరి పుష్కరాలు విజయ వంతంగా జరగాలంటే 2015 పుష్కరాల్లో పని చేసిన పోలీస్, రెవిన్యూ అధికారులను పూర్తి స్థాయిలో తరలించాలని
మేడా శ్రీనివాస్ సూచించారు. గోదావరి లో పేపర్ మిల్లు విష ద్రవ్యాలు కలుస్తున్నాయని యాగీ చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్షేత్ర స్థాయిలో చర్యలకు ఎందుకు వెనకంజ వేసార న్నారు. ముఖ్యమంత్రి జరిపిన పుష్కర సమీక్ష లో పవన్ కళ్యాణ్ పరిశీలించిన గోదావరి జల కాలుష్య ప్రమాదాలపై కనీసం చర్చించలేదని ఎద్దేవా చేసారు. నగరానికి , జీవనది గోదావరికి ఏపి పేపర్ మిల్లు శాపంగా



మారిందన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధి తో పేపర్ మిల్లు కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. కాలుష్య రహిత 2027 - గోదావరి పుష్కరాల దృష్ట్యా కూటమి ప్రభుత్వం డిప్యూటీ సీఎం మాటలకు విలువ ఇచ్చి పేపర్ మిల్లు పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పుష్కరాలకు 3 నెలలు ముందుగా పేపర్ మిల్లును మూసి వేయాల న్నారు. 2015 - పుష్కరా ల్లో జరిగిన అపకీర్తిని కూటమి ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన జరిపి సమర్ధ అధికారులను నియమించి కూటమి ప్రభుత్వం ప్రతిష్టను కాపాడుకోవాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు .ప్రసిద్ధ ఘాట్ల అభివృద్ధి లో నగర పాలక సంస్థ చోద్యం చూస్తుందని,అపారిశుధ్యాన్ని ఇంజ నీరింగ్ విభాగాలు పట్టించు కోవటం లేదన్నారు. పర్యాటక అభివృద్ధి లేక యువతకు ఉద్యోగ, ఉపాధి మార్గా లేవని, ముందు చూపు లేని నేతల వల్ల నగర అభివృద్ధి కుంటుపడు తుందని అవేదన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ డి వి రమణమూర్తి , దుద్దే త్రినాద్ , ఎమ్. డి. హుస్సేన్ , వర్ధనపు శరత్ కుమార్ , వాడపల్లి జ్యోతిష్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , మట్టపర్తి తులసి , లంక సత్యనా రాయణ , చల్లా సాంబ శివరావు , మాసా సుభద్ర, గెద్దాడ సుందరి , నాగూరి దుర్గ , చల్లా వంశీ , అడపా శేషగిరి తదితరులు పాల్గొన్నారు.




## ఐదుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసిన అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్...




**అడ్డతీగల,పెన్ పవర్, ఆగస్టు31:**అడ్డతీగల మండలంలోని తపస్సు కొండ రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమ రంగురాళ్ల తవ్వకాలు యదేచ్చగా సాగుతున్నాయి అనే కథనాలు ప్రచురితం కావడంతో ,అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. గజేంద్ర కుమార్ ఈ విషయంపై దృష్టి సారించారు. రంగురాళ్ల తవ్వకాలు కొనుగోలు వంటి అంశాలతో గతంలో సంబంధాలు ఉన్న వారిని గుర్తించి పోలీస్ స్టేషన్ కి రావలసిందిగా సిబ్బందితో పిలిపించి, సోమవారం అందుబాటులో ఉన్న ఐదుగురు వ్యక్తులు హాజరుకాగా ,వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు అడ్డతీగల సిఐ గజేంద్ర కుమార్ తెలిపారు.
గతంలో రంగురాళ్ల తవ్వకాలకు పాల్పడిన ప్రాంతాల్లో సొరంగాలు ఏర్పడి అవి కూలిపోవడంతో చాలామంది మృత్యువాత పడటంతో ముందు జాగ్రత్తగా, ఈ బైండోవర్ కేసులు నమోదు చేసి నట్లు సీఐ తెలిపారు. ఎవరైనా రంగురాళ్ళ త్రవ్వకాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ తెలిపారు. ఇది ఇలా ఉండగా స్థానిక ఫారెస్ట్ అధికారులు కూడా రంగురాళ్లతో సంబంధం ఉన్న వారిని పిలిపించి మొదటిగా హెచ్చరించడమే కాకుండా, మరల ఇటువంటి చర్యలు పునరావృతం అయితే పి.డి యాక్ట్ కేసులు నమోదు చేసేందుకు సన్నహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ఆడుదాం ఆంధ్ర అవకతవక లపై సమగ్ర విచారణ జరపాలి



- జిల్లా కలెక్టర్‌కు బీజేపీ వినతి పత్రం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఆగస్టు 31:** భారతీయ జనతా పార్టీ చేపట్టిన "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ల వద్ద క్రీడారంగ అభివృద్ధి, క్రీడాకారులకు మెరుగైన వసతులు, కేంద్ర ప్రభుత్వం "ఖేలో ఇండియా" నిధుల సక్రమ వినియోగం పై జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించారు.తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ఆధ్వర్యంలో, తూర్పుగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షులు పెరుమాళ్ళ పవన్ కుమార్ యువమోర్చా బృందంతో కలిసి జనతా వారధి టీం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ,
కేంద్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ఖేలో ఇండియా ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించడానికి, క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు.కేంద్ర నిధులు క్రీడాకారులకు, క్రీడా మైదానాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.
గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన "ఆడుదాం ఆంధ్ర" లో వచ్చిన ఆరోపణలు, నిధుల అవకతవకలపై సమీక్షించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామం, మండలంలో క్రీడా మైదానాలు, సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ పవన్ కుమార్ మాట్లాడు తూ,యువతలో క్రీడా ప్రతిభ ఉన్నప్పటికీ సరైన మౌలిక వసతులు, శిక్షణ ప్రోత్సాహం లేక ఎంతోమంది క్రీడాకారులు వెనుకబడు తున్నారన్నారు. జిల్లాలోని క్రీడా మైదానాల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా సదుపాయాల కల్పన, ప్రతిభావంతులైన క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, క్రీడా సామగ్రి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.సంబంధిత అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనతా వారధి కో-కన్వీనర్లు బండి సత్య ప్రసాద్, స్వామి సూర్యకిరణ్, బీజేపీ నాయకులు తనుబుద్ది భాస్కర్, తనకాల శ్రీనివాస రావు, సీతారాం,ముద్దుర్తి నాగభూషణం, యువమోర్చా సభ్యులు చంద్రశేఖర్, షణ్ముఖ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## తుది పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల.. అడ్డతీగల ఎంపీడీవో ఏ.వి.వి కుమార్..



**అడ్డతీగల,పెన్ పవర్, ఆగస్టు 31;**రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారము అడ్డతీగల మండలం లో తుది పోలింగ్ కేంద్రాల జాబితాను, అన్ని గ్రామ పంచాయతీలు మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురించరూ, మండలంలో 22 గ్రామపంచాయతీలలో 202 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో ఏ.వి.వి కుమార్ తెలిపారు.ఈ పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు సంబంధిత గ్రామపంచాయతీ నుండి వెలుపడలేదని, ఈ యొక్క తుది పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లా కలెక్టర్ ఆమోదముద్ర వేయడం జరిగిందని, అనంతరం ప్రచురించడం జరిగినది అని ఎంపీడీవో కుమార్ తెలిపారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు రంపచోడవరం తరలి రండి..

### జనసేన నాయకులు కుప్పాల. జయరామ్ ...




**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు 31;** సెప్టెంబర్ రెండో తేదీ బుధవారం జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను రంపచోడవరం నియోజకవర్గ పార్టీ పాయింట్ ఆఫ్ కాంట్రాక్ట్ కుర్ల. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కుప్పాల. జయరాం తెలిపారు. రంపచోడవరంలో రెండవ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ అలాగే బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ,ఈ కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలు అందరూ 94908 8754 74 కు తెలియజేయాలని, అడ్డతీగల జనసేన పార్టీ నాయకులు కుప్పాల. జయరాం తెలియజేశారు. రంపచోడవరం లో మీటింగ్ ఆర్కే రెస్టారెంట్ వద్ద నుంచి మొదలవుతుందని అలాగే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించడానికి గాను ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని అలాగే వచ్చిన కార్యకర్తలకు ఆర్కే రెస్టారెంట్ లో భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని కుప్పాల. జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు కార్యకర్తలు నాయకులు, పెద్ద ఎత్తున తరలివచ్చి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ అడ్డతీగల శాఖ నాయకులు కుప్పాల జయరాం తెలియజేశారు.

# విగ్రహాలకు నష్టం లేకుండా పునర్వ్యవస్థీకరిస్తాం

## గోదావరి బండ్ పై విగ్రహాల నిర్వాహకులతో ఎమ్మెల్యే, కమిషనర్ సమీక్ష



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** గోదావరి గట్టున నిర్మాణ దశలో ఉన్న రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులు, అక్కడ ఉన్న వివిధ మహనీయుల విగ్రహాలలో అపోహాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. విగ్రహాల నిర్వాహకులు, ప్రతినిధుల తో నగర పాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష నిర్వహించారు. రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి పనులతో విగ్రహాలకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, హామీ ఇచ్చారు. ప్రాజెక్టు తుది రూపకల్పనలో భాగంగా విగ్రహాలను అవసరమైన చోట యూనిఫామ్ రీలోకేషన్, సమాన దూరం, ఒకే అలైన్‌మెంట్, సమానమైన ప్లాట్‌ఫామ్ డిజైన్‌తో క్రమపద్ధతిలో ఏర్పాటు చేస్తామని వివరించారు. చూసే ప్రజలు, సందర్శకుల విగ్రహాలు ఒకే తరహా డిజైన్‌లో కనిపించేలా రూపొందిస్తున్నామని తెలిపారు. విగ్రహాల రూపం, పేర్లు, గుర్తింపులో జాగ్రత్తగా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే, కమిషనర్ స్పష్టం చేశారు. వివరాలను నిర్వాహకుల సమక్షంలోనే పరిశీలించి, వారి ఆమోదం అనంతరం తుది రూపకల్పనలో పొందుపరుస్తామని తెలిపారు. పరిసరాల ల్యాండ్‌స్కేపింగ్ ఉండేలా చూస్తామని అధికారులు వివరించారు. ప్లాట్‌ఫామ్‌ల లో సమానత్వం పాటిస్తామని చెప్పారు. , విగ్రహాలను తరలించే సందర్భంలో వాటి నిర్మాణానికి, ఫౌండేషన్‌కు నష్టం జరగకుండా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పనులు చేపడతామని చెప్పారు. రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత గోదావరి గట్టు ఒక సమగ్ర పర్యాటక, ప్రజా వినోద ప్రదేశంగా అందంగా కనిపించాలన్నదే లక్ష్యమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్లాంటర్లను సమన్వయం చేస్తామని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. విగ్రహాల నిర్వాహకుల సూచనలను పరిగణనలోకి తీసుకుని, వివాదాలకు తావులేకుండా ముందుకు వెళ్తామని చెప్పారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఆగస్టు 31;** సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, ఆన్లైన్ మోసాలకు గురైనప్పుడు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై వి క్రాంతికుమార్ సూచించారు. సోమవారం బర్రింకలపాడు గిరిజన ఆశ్రమ పాఠశాల, కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచితా లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్లు, ఓటీపీలు వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. దేశంలో అమల్లోకి వచ్చిన నూతన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరికత సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అది నియం చట్టాల గురించి విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించారు. నూతన క్రిమినల్ చట్టాల ప్రాముఖ్యత వాటి ఉద్దేశం ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించినట్లు తెలిపారు. మహిళల మరియు బాలికల భద్రతకు సంబంధించిన శక్తి యాప్ వినియోగం దాని ద్వారా అందుబాటులో ఉన్న భద్రత సేవలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించే విధానం వివరించమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాలో ప్రారంభమైన ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణ

**జిల్లా కలెక్టర్‌కు ఉద్యమ కార్యాచరణ నోటీసు అందజేసిన ఏపీ జేఏసీ అమరావతి నాయకులు**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్:** ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర శాఖ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా పోలవరం జిల్లాలో ఉద్యోగుల ఉద్యమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఏపీ జేఏసీ అమరావతి పోలవరం జిల్లా అడ్‌హాక్ కమిటీ సభ్యులు సోమవారం పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌ను కలిసి ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన నోటీసును అందజేశారు.

ఉద్యోగుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర శాఖ ప్రకటించిన కార్యాచరణను జిల్లాలో అమలు చేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ ఉద్యమ కార్యక్రమాల్లో భాగంగా భవిష్యత్ కార్యాచరణను ఉద్యోగులు సమిష్టిగా ముందుకు తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

కలెక్టర్‌కు నోటీసు అందజేసిన కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి పోలవరం జిల్లా అడ్‌హాక్ కమిటీ సభ్యులు షేక్ ఫయాజ్ భాషా (జిలానీ), డిప్యూటీ తహశీల్దార్లు వెంకటేష్, మహాలక్ష్మణరావు, జూనియర్ అసిస్టెంట్‌తో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

అలాగే రంపచోడవరం తహశీల్దార్ సీహెచ్ బాలాజీ, రాజవొమ్మంగి తహశీల్దార్ ఎస్. స్వామి, ఏఓ ఎస్.వి. సత్యనారాయణ, మారేడుమిల్లి తహశీల్దార్ అమ్మాజీ, వై.రామవరం తహశీల్దార్ శ్రీరాములు, గంగవరం తహశీల్దార్ శ్రీనివాస్, అడ్డతీగల తహశీల్దార్ తేజస్విని, గుర్తేడు తహశీల్దార్ శ్రీరామచంద్రమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ రవీంద్ర, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సీహెచ్ నిర్మలకుమారి, ఎం. భూలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ కె. వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ మాధురి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు ఎం. ఆనందీశ్వరరావు, ఎస్. వెంకట్‌రెడ్డి, ఎస్. మార్తమ్మ, బి. ప్రభావతి, పి. వీరమణి, రెవెన్యూ ఆపరేటర్ పి. లక్ష్మితో పాటు గ్రామ రెవెన్యూ సహాయకులు టి. చింతలమ్మ, సుబ్బలక్ష్మి, ఇతర రెవెన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగుల ఐక్యతతో ఏపీ జేఏసీ అమరావతి ప్రకటించిన ఉద్యమ కార్యాచరణను పోలవరం జిల్లాలో విజయవంతం చేయనున్నట్లు కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు తెలిపారు.

## మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించాలి



సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ 31:**జిల్లాలో మహిళా సంఘాల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఎక్స్‌అఫీషియో సెక్రటరీ వాకాటి కరుణ అధికారులను ఆదేశించారు.సోమవారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రైవేట్ సమావేశ మందిరంలో డీఆర్‌డీఏ--సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై అధికారులు, సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళా సంఘాలకు అందుతున్న బ్యాంక్ లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాల ప్రగతి, మహిళా పారిశ్రామికవేత్తల యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఆయా కార్యక్రమాల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక లావాదేవీలను సులభంగా పర్యవేక్షించేందుకు 'మన డబ్బులు-- మన లెక్కలు' యాప్‌ను ప్రతి మహిళా సంఘ సభ్యురాలు తప్పనిసరిగా తన మొబైల్ ఫోన్‌లో నమోదు చేసుకుని వినియోగించాలని సూచించారు. తమ ఆర్థిక లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకు నేలా సభ్యులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.అప్పు అవసరమైన ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి సకాలంలో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలకు రుణ సదుపాయాలను కల్పించడంతో పాటు, వాటిని ఆదాయాన్ని సమకూర్చే జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించేలా ప్రోత్సహిం చాలని తెలిపారు.సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. నగేష్, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. సత్యం నాయుడు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కనకరాజు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, సీఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా రవాణా అధికారి వై ఎస్ ఎన్ మూర్తి పదవీ విరమణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ)లో సుమారు 39 సంవత్సరాల పాటు అంకితభావం, నిబద్ధతతో సేవలందించిన తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీఓ) ఏలూరి సత్యనారాయ ణమూర్తి సోమవారం పదవీ విరమణ చేశారు.సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు ఆయన చేసిన కృషి, విధి నిర్వహణలో చూపిన చిత్తశుద్ధి, సమర్థత ప్రశంసనీయమని పలువురు అధికారులు, ఉద్యోగులు కొనియాడారు. రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోల మేనేజర్లు, సూపర్‌వైజర్లు, సివిల్, గ్యారేజీ, ట్రాఫిక్, సెక్యూరిటీ, లాజిస్టిక్స్ తదితర విభాగాల అధికా రులు, సిబ్బంది ఆర్టీసీ కార్యాలయ ప్రాంగణం లో వై ఎస్ ఎన్ మూర్తి , అన్నపూర్ణ దంపతులను ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

39 సంవత్సరాల సుదీర్ఘ సేవా ప్రయాణం ఏపీఎస్‌ఆర్టీసీ కుటుంబానికి చిరస్మరణీయమని, పదవీ విరమణ అనంతరం ప్రశాంతమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు.

# సీపీఐ ఛలో ఢిల్లీకి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తరలివెళ్లిన సీపీఐ శ్రేణులు...

- తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ నుంచి ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి పయనం...



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. ఆగస్టు 31**"బద్లావ్ జరూరీ హై -- మార్పు రావాలి" నినాదంతో సీపీఐ చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి సీపీఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాయి. సోమవారం తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ నుంచి ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి పయనమయ్యారు.

కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ స్థాయిలో వినిపించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తెలిపారు.

దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం, రైతుల సమస్యలు, కార్మికుల హక్కులపై దాడులు, పేదల జీవన సమస్యలు, మహిళల భద్రత తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి ప్రజల గొంతును బలంగా తీసుకెళ్లడమే ఛలో ఢిల్లీ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని, "ప్రజల కోసం పోరాటం -- ఢిల్లీ వరకు పోరాటం" అనే స్ఫూర్తితో సీపీఐ శ్రేణులు ఢిల్లీకి తరలివెళుతున్నాయని తెలిపారు. తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలతో నినాదాలు చేస్తూ ఢిల్లీ పయనమయ్యారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సికిలే పుష్పకుమారి, మండల నాగేశ్వరరావు, సనపల శ్రీనివాస్ లతో పాటు పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల శ్రేణులు ఢిల్లీకి తరలివెళ్ళారు.

## ప్రజల ఇబ్బందిని చూసి చలించిన గొర్రెల శ్రీధర్.

- వర్షానికి చిత్తడిగా మారిన కాలనీ రోడ్లకు సొంత నిధులతో మరమ్మతు...





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఆగస్టు, 31:**తాడేపల్లిగూడెం పట్టణంలో స్థానిక 17వ వార్డు గొర్రెల లక్ష్మీనారాయణ గారి కాలనీ మరియు ఇతర వీధుల నందు నివసిస్తున్నటువంటి ప్రజలకు చిన్నపాటి వర్షానికే రోడ్లు బురదమయం అయ్యి చిత్రచిత్తడిగా మారి అడుగు తీసి అడుగు వేయడానికి ఇబ్బంది పడుతున్న తరుణంలో ఈ ఇబ్బందిని గమనించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్..

గొర్రెల శ్రీధర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందిని గమనించి తన సొంత ఖర్చుతో ఆ రోడ్ల వెంబడి ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెట్లను తొలగించి, అలాగే గుంతల్లో బురద మట్టినీ తొలగించి, తానే స్వయంగా దగ్గరుండి డస్ట్ ను రోడ్ల వెంబడి లారీలతో తెప్పించి అన్ని రోడ్లను డస్ట్ తో వేయించి ప్రజలకు అసౌకర్యం లేకుండా శుభ్రమైన రోడ్లుగా మార్చడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు, వార్డు సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు శ్రీధర్ చేసిన ఈ మంచి పనిని అభినందించి హర్షం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు.

## కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ గా ఆర్ శివాజీ....



**కోరుకొండ/ గోకవరం పెన్ పవర్ ఆగస్టు :-- 31** కోరుకొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఆర్. శివాజీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వీధి నిర్వహణలో ఎంతో నిబద్ధత పనిచేస్తారని పేరు పొందిన శివాజీ గతంలో గోకవరం ఎస్సైగా విధులు నిర్వహించారు.ఆయన బదిలీపై కోరుకొండ వెళ్లి కొంతకాలం సేవలందించారు. అనంతరం బొమ్మూరు, రాజమహేంద్రవరం, దేవరపల్లి తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ తనదైన శైలిలో పోలీస్ సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఎస్ఐ శివాజీ కోరుకొండ రావడం పట్ల కోగురుకొండ గోపురం ప్రాంతాల చెందిన పలువురు ఫ్రెండ్లీ పోలీస్ వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహించిన శివాజీకి ఆయా ప్రాంతాల్లో మంచి పేరు ఉందని స్థానికులు తెలిపారు. తిరిగి కోరుకొండ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఆర్. శివాజీ ని పలువురు స్థానికులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది అభినందించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ఓజుబంద నల్లరాయి క్వారీలను తక్షణమే మూసివేయాలి

- ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించిన నాలుగు గ్రామాల ఆదివాసీలు, రైతులు
- బ్లాస్టింగ్‌లతో ఇళ్లు, పంట పొలాలకు నష్టం జరుగుతోందని ఆవేదన
- సెప్టెంబర్ 3న క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభ నిర్వహిస్తామని అధికారులు హామీ





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** పోలవరం జిల్లా గంగవరం మండలం జగ్గంపాలెం పంచాయతీ పరిధిలోని ఓజుబంద, దోనేలపాలెం, రాజవరం, ఎర్రంపాలెం గ్రామాల పరిసరాల్లో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీలను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీలు, రైతులు పెద్ద ఎత్తున రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు.

ఆదివాసి సంక్షేమ పరిషత్ సంపూర్ణ మద్దతుతో నిర్వహించిన ధర్నాలో బాధితులు క్వారీల నిర్వహణపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మైనింగ్ కార్యకలాపాలు, బ్లాస్టింగ్‌ల కారణంగా పంట పొలాలు, ఇళ్లు దెబ్బతింటున్నాయని, తమ జీవనోపాధితో పాటు పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు.

### బెదిరింపులు చేస్తున్నారని ఆరోపణ

నల్లరాయి క్వారీలను ప్రశ్నిస్తున్న ఆదివాసీలను కొందరు బెదిరింపులకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తామని బెదిరింపులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పంట పొలాలు, ఇళ్లు దెబ్బతింటున్న పరిస్థితిపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని క్వారీల నిర్వహణపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

### సెప్టెంబర్ 3న గ్రామసభ నిర్వహిస్తామని హామీ

ఆందోళన వద్దకు చేరుకున్న పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురువారం, సెప్టెంబర్ 3న ఓజుబంద గ్రామానికి వచ్చి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామసభ నిర్వహిస్తామని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.

అధికారుల హామీతో ఆదివాసీలు, రైతులు తాత్కాలికంగా తమ ఆందోళనను విరమించారు. అయితే సెప్టెంబర్ 3న అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, క్వారీల వల్ల జరుగుతున్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోకపోతే సెప్టెంబర్ 4 నుంచి క్వారీల వద్ద వాహనాలను అడ్డుకోవడంతో పాటు నిరాహార దీక్షలు చేపడతామని ఆదివాసీ నాయకులు హెచ్చరించారు.

ఈ ముట్టడి, ధర్నా కార్యక్రమంలో బాధితులు బెల్లం శివకుమార్ దొర, కుంజం దొంగబాబు, చోడి బుల్లబ్బాయి దొర, పాతర చిన్న కన్నాయమ్మ, చెడెం మరియమ్మ, పాతర సీతమ్మ, ఈక పాండు దొర, కుంజం బుచ్చమ్మ, పూసం వీరాయమ్మ, కంగాల వెంకటరావుతో పాటు ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, పిటా ప్రసాద్, కంగారు అబ్బాయి దొర, చోడి ఏడుకొండలరావు దొర, కారు అరుణకుమారి, కలుముల ప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి--సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఏటిపల్లిలో ఇంటింటి ప్రచారం



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం జడేరు పంచాయతీ పరిధిలోని 39వ బూత్ ఏటిపల్లి గ్రామంలో సోమవారం రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి--సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఐదో యూనిట్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ పాల్గొని గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని నాయకులు సూచించారు.

గ్రామస్థులతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి--సంక్షేమం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే ఉద్దేశంతో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 39వ బూత్ కన్వీనర్ పుడిగి శ్యామల, పుడిగి నాగరాజు, పుడిగి బాలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- గ్రీవెన్స్‌కు 368, రెవెన్యూ క్లినిక్‌కు 29 దరఖాస్తులు
- అర్జీలను పరిశీలించి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు
- పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** పోలవరం జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలతో పాటు వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. పరిష్కరించగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ, మరికొన్ని సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించి సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని పేర్కొన్నారు.

సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, రంపచోడవరం ఆర్డీవో కె. స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 368 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌కు 29 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### వ్యవసాయ బోరు, విద్యుత్ కనెక్షన్ కోసం వినతి

దేవీపట్నం మండలం తున్నూరు గ్రామానికి చెందిన సాదల విజయభాస్కర్ రెడ్డి, కళ్యాణి, బచ్చల శ్రీదేవి తదితరులు సుమారు 20 ఎకరాల్లో వ్యవసాయం చేసుకునేందుకు వ్యవసాయ బోరు, విద్యుత్ సదుపాయం, మోటారు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

అడ్డతీగల మండలం పులిగోగుల పంచాయతీ పరిధిలోని మల్లయ్యపాకలు గ్రామంలో శతాబ్ద కాలంగా వ్యవసాయం చేసుకుంటున్న 21 మంది రైతులకు సుమారు 50 ఎకరాల భూమికి అటవీ హక్కుల చట్టం కింద పట్టాలు మంజూరు చేయాలని కోసూరి నూకాలమ్మ, కోసూరి సీతమ్మ, కోసూరి అజ్జమ్మ, కోసూరి వెంకటలక్ష్మి తదితరులు వినతిపత్రం అందజేశారు.

### పోలవరం నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ కోసం దరఖాస్తులు

పోలవరం ప్రాజెక్టు ముంపు కారణంగా నష్టపోయిన 15 మంది బాధితులకు పునరావాసం, పునర్నిర్మాణ ప్యాకేజీ మంజూరు చేయాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన బాలికలకు కూడా ప్యాకేజీ వర్తింపజేయాలని చెదల నాగిరెడ్డి, వలల లక్ష్మణ్ రెడ్డి, కదల నాగమణి తదితరులు దరఖాస్తు సమర్పించారు.

కొండమొదలు పంచాయతీకి చెందిన 15 కుటుంబాలకు పోలవరం ప్రాజెక్టు కింద పునరావాసం, పునర్నిర్మాణ ప్యాకేజీ మంజూరు చేయాలని వేట్ల విజయ, వేట్ల సత్యనారాయణ, కోండ్ల రామిరెడ్డి తదితరులు కోరారు.

### పీవీటీజీ గిరిజనులకు పవర్ టిల్లర్లు మంజూరు చేయాలి

గుర్తేడు మండలం పాతకోట పంచాయతీ పరిధిలోని సుమారు 30 మంది పీవీటీజీ గిరిజన రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు పవర్ టిల్లర్లు మంజూరు చేయాలని కె. శివశంకర్ రెడ్డి, పి. లింగారెడ్డి, ఎస్. సంజీవరెడ్డి తదితరులు దరఖాస్తు సమర్పించారు.

ప్రజల నుంచి అందిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డీఎన్‌వీ రమణ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ షేక్ షరీఫ్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ దాసరి రత్నాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవదానం, పీహెచ్‌వో నరేంద్ర కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, జిల్లా మలేరియా అధికారి భాస్కరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, అచ్చుతాచారి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రాంప్రసాద్, సీపీఓ వెంకట్రావు, జిల్లా ఖజానా అధికారి కుమార్, డీసీహెచ్‌ఎస్ సాంబశివరావు, పీఏఓ ఎల్. రాంబాబు, డిప్యూటీ తహసీల్దార్లు శ్రీధర్, రవీంద్రబాబు, శివ, శ్రీరామచంద్రమూర్తి, డీఈలు పి. వెంకటరమణ, చైతన్య, శివ, సుబ్బారావు, ఆర్టీవో రాజేష్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ ఉపేంద్ర, ఐటీడీఏ ఏవో ఎర్రంశెట్టి రాజు, ఎల్‌డీఎం ప్రదీప్, సీడీపీఓలు క్రాంతి కుమారి, ప్రత్యూష, డిప్యూటీ ఏపీఈపీడీసీఎల్ ఇంజనీర్ సాలెం రాజ్, డీపీఎం జి. నాగభూషణరావు, తహసీల్దార్లు సీహెచ్ బాలాజీ, అమ్మాజీ, సరిత, సీహెచ్ శ్రీనివాసరావు, శివ, కరక సత్యనారాయణ, తేజస్విని, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# పీజీఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలి



- ప్రతి అర్జీని పూర్తిస్థాయిలో పరిశీలించాలి
- నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి చర్యలు
- సంబంధిత అధికారులకు కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశాలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 31**: పోలవరం జిల్లాలో పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రజా సమస్యల దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించే బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు.

సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో పీజీఆర్ఎస్‌కు వచ్చిన సమస్యల దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. స్వాతి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చే తాగునీటి సమస్యలు, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన సమస్యలు, రహదారుల సమస్యలు, అంగన్‌వాడీ కేంద్రాల సమస్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు అందిన వెంటనే సంబంధిత దరఖాస్తుదారుతో సంప్రదించి, అవసరమైతే వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.

పోలవరం జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. దరఖాస్తుదారులతో ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా సంప్రదిస్తూ, వారి సమస్యల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా దరఖాస్తుదారులకు ఫోన్ కాల్స్ వచ్చే అవకాశం ఉంటుందని, ఆ కాల్స్ రాకముందే సంబంధిత అధికారులు దరఖాస్తుదారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు వచ్చే దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ముఖ్యమంత్రి కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పీజీఆర్ఎస్‌కు వచ్చే అన్ని దరఖాస్తులపై వారానికోసారి సమీక్ష, పరిశీలన జరుగుతుందని తెలిపారు. ప్రతి దరఖాస్తును ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, దరఖాస్తుదారుడి అర్హతను పరిగణనలోకి తీసుకుని ఒకటికి రెండుసార్లు పరిశీలించిన అనంతరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని ఒక్కో మండలంలో, ఒక్కో ప్రభుత్వ శాఖలో ఎన్ని పీజీఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయనే అంశంపై కలెక్టర్ మండలాల వారీగా ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా పోలవరం జిల్లాలో ఇప్పటికే మంజూరైన వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కె. దినేష్ కుమార్ సూచించారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ షేక్ షరీఫ్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ దాసరి రత్నాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవదానం, పీహెచ్‌వో నరేంద్ర కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, జిల్లా మలేరియా అధికారి భాస్కరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, అచ్చుతాచారి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రాంప్రసాద్, సీపీఓ వెంకట్రావు, జిల్లా ఖజానా అధికారి కుమార్, డీసీహెచ్‌ఎస్ సాంబశివరావు, పీఏఓ ఎల్. రాంబాబు, డిప్యూటీ తహసీల్దార్లు శ్రీధర్, రవీంద్రబాబు, శివ, శ్రీరామచంద్రమూర్తి, డీఈలు పి. వెంకటరమణ, చైతన్య, శివ, సుబ్బారావు, ఆర్టీవో రాజేష్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ ఉపేంద్ర, ఐటీడీఏ ఏవో ఎర్రంశెట్టి రాజు, ఏపీవో జనరల్ డీఎన్‌వీ రమణ, ఎల్‌డీఎం ప్రదీప్, సీడీపీఓలు క్రాంతి కుమారి, ప్రత్యూష, డిప్యూటీ ఏపీఈపీడీసీఎల్ ఇంజనీర్ సాలెం రాజ్, డీపీఎం జి. నాగభూషణరావు, తహసీల్దార్లు సీహెచ్ బాలాజీ, అమ్మాజీ, సరిత, సీహెచ్ శ్రీనివాసరావు, శివ, కరక సత్యనారాయణ, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 46,487 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

- సెప్టెంబర్ 1న ఇంటి వద్దనే పంపిణీకి రూ.19.51 కోట్లకు పైగా నిధుల విడుదల
- వృద్ధాప్య పింఛనుదారుడు మృతి చెందితే అర్హత మేరకు భార్యకు వితంతు పింఛను
- డీఆర్‌డీఏ--సెర్ప్ పీడీ డాక్టర్ దాసరి రత్నాకర్ రావు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** పోలవరం జిల్లాలో ఆగస్టు నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల కింద 46,487 మంది లబ్ధిదారులకు రూ. 19,51,78,000 పింఛను మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని డీఆర్‌డీఏ--సెర్ప్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ దాసరి రత్నాకర్ రావు తెలిపారు. సెప్టెంబర్ 1న లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దనే పింఛన్ల పంపిణీ చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

ఆగస్టు 29న విడుదల చేసిన పింఛన్ల వివరాల ప్రకారం జిల్లాలోని వివిధ వర్గాల లబ్ధిదారులకు ప్రభుత్వం పెంచిన పింఛను మొత్తాలను అందజేస్తోందన్నారు.

### 23,216 మంది వృద్ధులకు రూ.9.41 కోట్లు

వృద్ధాప్య పింఛనును రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో పోలవరం జిల్లాలో 23,216 మంది వృద్ధులకు రూ.9,41,40,000 విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లాలో 17,373 మంది వితంతువులకు రూ. 7,05,72,000 పింఛను మొత్తాన్ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా నేత కార్మికులు 47 మందికి రూ. 1,88,000, కల్లు గీత కార్మికులు ఆరుగురికి రూ. 24,000, మత్స్యకారులు 26 మందికి రూ. 1,08,000, ఒంటరి మహిళలు 818 మందికి రూ. 33,24,000, సంప్రదాయ చెప్పుల తయారీదారులు 17 మందికి రూ. 68,000, ట్రాన్స్‌జెండర్లు ఆరుగురికి రూ. 24,000, డప్పు కళాకారులు 53 మందికి రూ. 2,12,000 చొప్పున పింఛన్లు విడుదలయ్యాయని తెలిపారు.

### 3,778 మంది దివ్యాంగులకు రూ.2.30 కోట్లు

దివ్యాంగుల పింఛనును రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచడంతో జిల్లాలోని 3,778 మంది దివ్యాంగులకు రూ.2,30,88,000 విడుదల చేసినట్లు డీఆర్‌డీఏ--సెర్ప్ అధికారులు తెలిపారు. బహుళ వైకల్యం, కుష్ఠు వ్యాధి తదితర ప్రత్యేక విభాగాలకు చెందిన లబ్ధిదారులకు కూడా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు పింఛన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా సామాజిక భద్రత పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. డయాలసిస్‌పై ఉన్న దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిగ్రస్తులు, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులు, తలసేమియా, తీవ్రమైన హీమోఫీలియా తదితర వర్గాలకు ప్రభుత్వం నిర్దేశించిన మొత్తాల మేరకు పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు.

### భర్త మృతి చెందితే భార్యకు వితంతు పింఛను

వృద్ధాప్య పింఛను పొందుతున్న వ్యక్తి మరణించిన సందర్భంలో అర్హత కలిగిన ఆయన భార్యకు ప్రభుత్వ నిబంధనల మేరకు వితంతు పింఛను మంజూరు చేసే విధానం అమలులో ఉందని పీడీ రత్నాకర్ రావు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెలలో పోలవరం జిల్లాలో 47 మంది మహిళలకు వితంతు పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

అర్హులైన కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తోందన్నారు.

మొత్తంగా పోలవరం జిల్లాలో వివిధ కేటగిరీలకు చెందిన 46,487 మంది లబ్ధిదారులకు రూ. 19,51,78,000 పింఛను మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. సెప్టెంబర్ 1న పింఛను పంపిణీదారుల ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేసేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.



# వెదురు సాగుతో మహిళా రైతుల ఆర్థికాభివృద్ధి

- 12 మండలాల్లో 7,484 మంది గిరిజన మహిళా రైతులకు వెదురు సాగు లక్ష్యం
- వెదురు ఉత్పత్తులతో ఈ ప్రాంత చరిత్ర మార్చేందుకు ప్రణాళికలు
- కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** పోలవరం జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు వెదురు సాగు ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. మహిళా రైతులు వెదురు సాగును ప్రోత్సహించుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.

సోమవారం రంపచోడవరం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వెదురు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే, శాసన మండలి చైర్మన్ మిరియాల శిరీషాదేవి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా రైతులు వెదురు సాగుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెదురు మొక్కల పెంపకం, సంరక్షణ, సాగు విధానాలపై మహిళా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరకు కాఫీకి ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లే, పోలవరం జిల్లాలో వెదురుకు కూడా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. దేశంలోనే పోలవరం జిల్లాలో వెదురు విస్తారంగా లభిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు దానిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోయామని అన్నారు. ఇకపై ఈ ప్రాంతంలో లభించే వెదురును వినియోగంలోకి తీసుకువచ్చి స్థానికులకు ఆర్థిక ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వెదురుతో అగరబత్తులు, వివిధ రకాల ఫర్నిచర్‌తో పాటు అనేక విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయవచ్చని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వెదురుతో ప్రత్యేక నిర్మాణాలు, ఫర్నిచర్ కూడా తయారు చేస్తున్నారని పేర్కొన్నారు.

40 సంవత్సరాల వరకు ఆదాయ అవకాశం

37 సెంట్ల భూమిలో 60 వెదురు మొక్కలు నాటితే, మొదటి నాలుగు సంవత్సరాల అనంతరం సుమారు రూ.35 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఆ తర్వాత సంవత్సరానికి ఆదాయం పెరుగుతూ సుమారు 40 సంవత్సరాల వరకు ఆర్థిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు.

పోలవరం జిల్లాలోని 12 మండలాల్లో 10 వేల మంది రైతులను వెదురు సాగులో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 7,484 మంది గిరిజన మహిళా రైతులు 2,769.08 ఎకరాల్లో వెదురు మొక్కలు నాటేందుకు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు.

వెదురు మొక్కలను నాటిన రైతులు మూడు నుంచి నాలుగు సంవత్సరాల పాటు వాటిని సమర్థవంతంగా సంరక్షిస్తే, సుదీర్ఘకాలం ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. వెదురు సాగు చేపట్టే రైతులకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

వెదురుతో వివిధ రకాల ఫర్నిచర్, ఇతర ఉత్పత్తులను తయారు చేసేందుకు ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. వెదురు ఉత్పత్తిని పెంచి ఈ ప్రాంత ఆర్థిక చరిత్రను మార్చేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలిపారు.

వెదురు సాగు చేపట్టే మహిళా రైతులకు మొక్కల సంరక్షణ, సాగు కోసం ఉపాధి హామీ పథకం ద్వారా రెండేళ్ల పాటు 37 సెంట్ల విస్తీర్ణానికి రూ.34,775 మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కాకినాడ ప్రాంతంలోని పెద్ద కంపెనీలు ప్రతి సంవత్సరం నాలుగు లక్షల నుంచి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరకు వెదురు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

మహిళలు వెదురు సాగును సద్వినియోగం చేసుకోవాలి: శిరీషాదేవి రంపచోడవరం ఎమ్మెల్యే, శాసన మండలి చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. భూములు ఉన్న ప్రతి గిరిజన మహిళా రైతు వెదురు సాగును చేపట్టి, దీర్ఘకాలికంగా తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.

పోలవరం జిల్లాలో వెదురు సాగుతో పాటు మహిళా రైతులు అంతర పంటలను కూడా సాగు చేయాలని ఆమె అన్నారు. వెదురు సాగు చేపట్టే రైతులకు స్థానిక స్థాయిలోనే విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కోరారు.

మహిళా సంఘాల అభివృద్ధి కోసం శ్రీనిధి ద్వారా సుమారు రూ.200 కోట్ల నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, అవసరానికి అనుగుణంగా తిరిగి రుణ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు.

పోలవరం జిల్లాలోని మహిళా సంఘాలు వివిధ రంగాల్లో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా మహిళా సంఘాలకు ఉపాధి, ఆదాయం పెంచేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అనంతరం ముఖ్య అతిథులు మహిళా రైతులకు వెదురు మొక్కలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీమతి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ప్రభుత్వ నాయకులు పి. శ్రీనివాసరావు, కుండ్ల రాజ్‌కుమార్ రెడ్డి, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, డ్వామా పీడీ రాంప్రసాద్, తహసీల్దార్ సీహెచ్ బాలాజీ, డీపీఎంలు దుర్గాప్రసాద్, జి. నాగభూషణరావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, ఏపీఓ సురేష్, స్థానిక నాయకులు పెంటపాటి అనంత మోహన్, వై. నిరంజని దేవి, అడబాల బాపిరాజు, చవలం బాపిరాజు, పండ చెల్లన్నదొర, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగ భవాని, ఏపీఎంలు శ్రీరామ్, ఆదినారాయణ, అప్పారావు, స్వామి, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పోలవరం జిల్లాలో తక్షణమే ఐటీడీఏ పాలకమండలి సమావేశం నిర్వహించాలి




- గిరిజన ప్రాంతాల సమస్యల పరిష్కారానికి సమావేశం అత్యవసరం
- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు డిమాండ్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 31:** నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారానికి, గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు తక్షణమే ఐటీడీఏ పాలకమండలి సమావేశం నిర్వహించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు డిమాండ్ చేశారు.

రంపచోడవరంలో గంగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆదివాసీ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో లోతా రామారావు మాట్లాడారు. నూతన పోలవరం జిల్లా పరిధిలోని గిరిజనుల సమస్యల పరిష్కారంలో ఐటీడీఏ పాలకమండలి సమావేశం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, వైద్యం, విద్య, విద్యుత్ తదితర మౌలిక వసతుల సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకే వేదికపై చర్చించి పరిష్కార మార్గాలను రూపొందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

**గిరిజన సంక్షేమ నిధులపై సమీక్ష అవసరం**

గిరిజనాభివృద్ధి కోసం కేటాయించిన నిధులు ఎంతవరకు వ్యయమయ్యాయి, నిర్దేశించిన లక్ష్యాలు ఎంతవరకు అమలయ్యాయనే అంశాలపై పాలకమండలి సమావేశంలో పారదర్శకంగా సమీక్ష జరగాలని లోతా రామారావు అన్నారు.

పోడు భూముల పట్టాలు, గిరిజనుల భూసమస్యలు, 1/70 చట్టం అమలు, అటవీ హక్కుల చట్టం అమలులో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలను సమావేశంలో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు.

**పోలవరం నిర్వాసితుల సమస్యలపై పర్యవేక్షణ అవసరం**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అందాల్సిన పునరావాసం, పునర్నిర్మాణ ప్యాకేజీ అమలు, పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై కూడా పాలకమండలి సమావేశంలో సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలపై ప్రత్యక్ష పర్యవేక్షణకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని అన్నారు.

జిల్లా పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్న జిల్లా యంత్రాంగం గిరిజనుల జీవితాలతో ముడిపడి ఉన్న కీలకమైన ఐటీడీఏ పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో ఆలస్యం ఎందుకు జరుగుతోందో స్పష్టం చేయాలని లోతా రామారావు ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని కోరారు.

**ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి**

స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన హక్కుల పరిరక్షణకు సంబంధించిన బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్టీ కమిషన్ ప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించి ఐటీడీఏ పాలకమండలి సమావేశం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆదివాసీ ప్రాంతాల స్వయంపాలన, హక్కుల సాధన కోసం రాజ్యాంగం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసీ మేధావులు, చదువుకున్న యువత, గిరిజన ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. తమ హక్కులు, ప్రాంతీయ సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా యంత్రాంగం ఇకనైనా స్పందించి తక్షణమే ఐటీడీఏ పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏజెన్సీ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆదివాసీలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని లోతా రామారావు హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈతపల్లి సిరిమాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సూరిబాబు, రాము, శ్రీను, సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తోరగా వెంకటరాజంకు ఘనంగా వీడ్కోలు

**ఇర్లపల్లి ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమం**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్:** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం ఇర్లపల్లి ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన తోరగా వెంకటరాజంకు పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెంకటరాజం పాఠశాలలో అందించిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. తన విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి సహకరించారని పేర్కొన్నారు.

అనంతరం పదవీ విరమణ పొందిన తోరగా వెంకటరాజంను ఘనంగా సన్మానించి, శాలువా కప్పి అభినందించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పీఎంఆర్‌సీ స్టాఫ్ ఏటీఓ బి. చిన్నబాబు, ఈ. మంగిరెడ్డి, బొండ్ల వరప్రసాదరావు, శిరీషాదేవి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కూటమి సంస్కరణలతో రాష్ట్రాభివృద్ధికి దోహదం

- ఉట్ల, బి.రామన్నపాలెంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం
- రెండేళ్ల ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం
- ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 31**: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు.

రంపచోడవరం మండలం ఉట్ల, బి.రామన్నపాలెం గ్రామాల్లో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు పెంటపాటి అనంతమోహన్ ఆధ్వర్యంలో 'రెండేళ్ల నమ్మకం--సంక్షేమం--అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శిరీషాదేవికి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.

అనంతరం కూటమి శ్రేణులతో కలిసి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన ఆమె, కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో భాగంగా రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

**సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా 269 అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా అర్హులైన గృహిణులకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు.

కుటుంబంలోని పిల్లలందరికీ ప్రయోజనం చేకూరేలా 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, షూస్, ఇతర అవసరమైన వస్తువులను అందిస్తున్నామని పేర్కొన్నారు.

చేనేత కార్మికులు, నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాలో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**రైతులు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం**

అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు వ్యవసాయ పెట్టుబడికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన రైతులందరికీ ఎలాంటి వివక్ష లేకుండా విడతల వారీగా నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.

పేదలకు గృహాలు అందించడంతో పాటు వివిధ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్లకు 'ఆటో డ్రైవర్ సేవ' పథకం ద్వారా రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల ప్రయాణ సౌకర్యాల కోసం దివ్యాంగ శక్తి పథకం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

అర్హత కలిగిన ఒక్క లబ్ధిదారుడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి శాఖ అర్హులైన వారి వివరాలను సిద్ధం చేసి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

**ప్రజల వినతులపై స్పందన**

ఇంటింటి ప్రచార కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన శిరీషాదేవి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పారదర్శకంగా చేరేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెంటపాటి అనంతమోహన్, ప్రధాన కార్యదర్శి కోసు నాగన్న దొర, క్లస్టర్ ఇన్‌చార్జి కారం సింహాచలం, సీతపల్లి బాపనమ్మ తల్లిగుడి చైర్మన్ కుంజం బాపన్నదొర, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పండా చల్లన్నదొర, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అడబాల బాపిరాజు, ఉట్ల మాజీ సర్పంచ్ ముర్రం లక్ష్మి, మాజీ ఎంపీటీసీ మడకం బాపన్నదొర, యూనిట్ ఇన్‌చార్జిలు బుడ్డిగా రాజేంద్ర వరప్రసాద్, సిద్ధ వెంకన్నదొర, బలిజ నాగిరెడ్డి, వెలమలకోట మాజీ సర్పంచ్ వంతల అచియమ్మ, కారం శేషాయమ్మ, సాధల సత్యవతి, కారం వెంకటేశ్వర్లు, సారపు జోగిదొర, కారం రాజగోపాల్, నరేష్, ఈక నాగన్నదొర, గణపతి, ప్రతివాద రమణ, వీవీ చిన్నలుదొరతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.